VISALANDHARA Phone 6376

ఉదయం

# విశాలాంధ్ర

Regd No. H. 203

702538

సంపుటి 16, సంచిక 350 | విజయవాడ 15—3—1967 బుధవారం [ 4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజెంటు ద్వారా | | పోస్టు ద్వారా |
|---|---|---|---|
| నెలకు | రు. 3-75 | ... | రు 4-25 |
| 3 నెలలకు | రు. 11-25 | ... | రు. 12-75 |
| 6 నెలలకు | రు. 22-00 | ... | రు 25-50 |
| సంవత్సరానికి | రు. 44-00 | ... | రు. 51-00 |

గుణము పొడువు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్ము
సంజీవ గూడు పంట్లపొడి
I.O.L. ఔషధయోక్తప్రచారి: పంటి సంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆంటిమంత్రిన్ సరముల బలవృద్ధి టానిక్
టిబులా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలక తైలము
సాలసంస్థ: యునైటెడ్ కంపెనీ, మదరాసు, హైదరాబాద్, విజయవాడ, బొంబాయి.

మా స్టాకిస్టులుగా నుండుటకు మీకిష్టమేనా?

# రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధింపు; వెక్కువర్గాల తీవ్ర నిరసన

## ప్రజా వ్యతిరేక చర్యతో కొత్త కేంద్ర ప్రభుత్వం పాలన మొదలైందని ప్రముఖుల ఖండన

### రాష్ట్రపతిని కలుసుకునేందుకు ప్రతిపక్షసభ్యుల సన్నాహం

న్యూఢిల్లీ, మార్చి 14

రాజస్థాన్‌పై కాంగ్రెసు పాలనను పరోక్షంగా రుద్దుతూ, కేంద్రప్రభుత్వం ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినందుకు నేడు దేశవ్యాపితంగా నిరసన వ్యక్తమైనది.

ఇందిరాగాంధీ నాయకత్వాన కొత్తగా ఏర్పడిన మంత్రి వర్గం ఇలాంటి అక్రమ చర్యతో పరిపాలనను ప్రారంభించడం విచారకరమనీ రాజ్యాంగ నిపుణులు శ్రీ కె. సంతానం విమర్శించారు.

రాష్ట్ర యదార్థ పరిస్థితిని గురించి రాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని గురించి రాష్ట్రపతికి తెలియచేయటానికి సంయుక్తకార్యాచరణ సభ్యులంతా ఢిల్లీకి బయలుదేరుతున్నారని. జనసంఘ్ అధ్యక్షులు శ్రీ యస్. ఆగర్వాల్ పత్రికలవారికి చెప్పారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను నెలకొల్పటంద్వారా మెజారిటీ పార్టీకి అన్యాయం జరిగిందన్నారు.

సంయుక్తకార్యాచరణ ఇంకా రాష్ట్ర శాసన సభలో మెజారిటీ వుందని అన్నారు.

మార్చి 11 న తమకు మెజారిటీ వుందని సుఖాడియా చెప్పారు. 14 వ తేదీన మంత్రి వర్గం ప్రమాణస్వీకారం చేస్తారనిఅన్నారు. అప్పటివరకు శాంతిభద్రతల సమస్య ప్రభుత్వానికి ఉత్పన్నంకాలేదు. తీరా మెజారిటీ తగ్గకిలేనని తెలుసుకున్న తర్వాత శాంతిభద్రతలు లోపించాయని ఈ పాలనకి పూనుకున్నారు" అని ఆయన విమర్శించారు.

ప్రతిపక్షాలకే బలంవుంటే మార్చి 14 న శాసనసభలో చూపించవచ్చునని ప్రధాన మంత్రియాదా చెప్పారు. ఆ కారణంవల్లనే 20 న సమావేశపర్చవలసిన శాసనసభను 14 వ తేదీనే సమావేశ పర్చటానికి ప్రభుత్వం నిర్ణయించింది అని చెప్పారు.

### కె. సంతానం విమర్శ

మద్రాసు, మార్చి 14

రాజస్థాన్ శాసనసభను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని శ్రీ కె. సంతానం నేడిక్కడ పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

ఇందిరా గాంధీ నూతన మంత్రివర్గం చేసిన మొట్టమొదటి పెద్దతప్పు ఇదని ఆయన వర్ణించారు.

అధికారపార్టీ అంటే దేశప్రజలకు విశ్వాసం, నమ్మకం పోయినప్పుడు ప్రతిపక్ష పార్టీలను పిలిచి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయించుకోవటం గవర్నర్ చేయాల్సిన కనీసకర్తవ్య మని అన్నారు.

గవర్నర్ చర్య ప్రతిపక్షాలకు ఆగ్రహం కల్గించేదిగా వున్నా, హింసాత్మకం ధరించే ప్రతిక్రియలకు పూనుకోకుండా వుండాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో తప్పుచేసినంత మాత్రాన రాజ్యాంగ ప్రజల

( మిగతా 8 వ పేజీలో )

### సంజీవరెడ్డికి జరిగిన స్వస్తి

#### నిర్ణయం ప్రధానిదేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, మార్చి 14

శ్రీ సంజీవరెడ్డిని కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పిస్తూ చేసిన నిర్ణయం పూర్తిగా ప్రధాని ఇందిరా గాంధీదేనని శ్రీ బ్రహ్మానంద రెడ్డి యీ రోజు యిక్కడ పత్రికా వారితో చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ రోజే ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

ఆయనను (శ్రీ సంజీవరెడ్డిని) ఆంధ్ర మంత్రివర్గంలోకి ఆహ్వానించే యోచన ఏమైనా వుందా అని ఒక విలేకరి ముఖ్య మంత్రిని ప్రశ్నించారు.

"ఆయన గౌరవనీయుడు"

ఈ ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి యిలా సమాధానమిచ్చారు:

"నాకు యితరులను నొప్పించే అలవాటు లేదు. ఆయన (సంజీవరెడ్డి) యీ దశలన్నీ (సంస్థానము, ముఖ్యమంత్రి పదవి అన్నీ) దాటి వెళ్ళినవారు. లోపల వున్నా బయట వున్నా ఆయన గౌరవనీయుడే."

తాను ఢిల్లీనుంచి వచ్చేముందు శ్రీసంజీవ రెడ్డినిచూచి వచ్చానని. 9 వ తేదీన కూడా కలుసుకున్నానని ఆయన చెప్పారు.

#### ఆర్థిక శాఖ

శ్రీ చెన్నారెడ్డి కేంద్రానికి వెళ్ళినందువల్ల రాళ్లిఅయిన ఆర్థికశాఖనుగూడా తానే పుచ్చుకుంటానని. బడ్జెట్ తానే ప్రవేశపెడతానని శ్రీ బ్రహ్మానందరెడ్డి మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

ఎన్నికల ప్రచార సందర్భంగా గుజరాత్‌లో కాంగ్రెసు కార్యకర్తలు అవలంబించిన గూండా తత్వంపట్ల న్యాయవిచారణ జరపాలని సుబ్రహ్మణ్యస్వతంత్రపార్టీ కోరింది.

### తాష్కెంట్‌కు తిరిగి భూకంపం

మాస్కో, మార్చి 13

ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో యీ రోజు తెల్లవారుజామున మళ్లీ భూకంపం సంభవించినట్టు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. అయితే ఆస్తినష్టం జరగ నష్టం వివరాలేమీ తెలియరావేదు.

గత సంవత్సరం ఈ నగరంలో పలుసార్లు భూకంపాలు జరిగిన విషయం వాటికు తెలిసినదే.

### ఆరిఫ్ పర్షియా సందర్శన

#### టెహరాన్‌కు ఆగమనం

టెహరాన్, మార్చి 14

ఇరాక్ రిపబ్లిక్ అధ్యక్షులు ఆరిఫ్ రహ్మాన్ ఆరిఫ్ యీరోజు టెహరాన్‌లో పర్యటనకోసం వచ్చారు.

ఆయన బసరాజులపాటు యీదేశంలో వుంటారు.

టెహరాన్ విమానాశ్రయంలో షా రియా రాజు, ఆయన భార్య, పలువురు ఉన్నతాధికారులు ఆరిఫ్‌కు స్వాగతమిచ్చారు.

ఇరాక్‌లో 1958 లో విప్లవం జరిగి హైషేమైట్ రాజు పదవీచ్యుతుడైనప్పటినుంచి యీ రెండు దేశాల మధ్య సంబంధాలు అంత బాగాలేవు ఆరిఫ్ పర్యటన పరిణామంగా యీ పరిస్థితి మారవచ్చునని అన్నారు.

### హోం మంత్రి చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13

ప్రస్తుత పరిస్థితులలో తాను మంత్రివర్గం యేర్పాటు చేయలేనని ముఖ్యమంత్రి శ్రీసుఖాడియా కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ తెలియజేసిన కారణంగా, రాజస్థాన్ పరిపాలనా నిర్వహణ బాధ్యతలను స్వాధీనం చేసుకొంటూ, రాష్ట్రపతి ఈ రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారని హోంమంత్రి శ్రీ చావన్ నేటిరాత్రి యిక్కడ ప్రకటించారు.

ఈ ప్రకటనపై ఇప్పుడేరాష్ట్రపతినంతకం చేశారని ఆయన అన్నారు.

రాజస్థాన్ పరిపాలనా నిర్వహణను తీసుకొని సమస్య ఈ రోజు సాయంత్రం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తర్చించబడింది.

పరిపాలనా నిర్వహణా బాధ్యతలు స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయానికిరావడానికి దారితీసిన కారణాలన్నీ అని విలేకరులు అడుగగా రాష్ట్ర అసెంబ్లీ మెజారిటీ తనకు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని పరిస్థితులు చూడవలసి వుందని ముఖ్యమంత్రి సుఖాడియా సమర్థనానికి వ్రాస్తూ తెలియ చేశారని అన్నారు.

రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని గత 10 రోజులుగా, రాష్ట్రంలో ప్రతిపక్షాలు సృష్టించిన పరిస్థితినికూడ చూడవలసివుందని సుఖాడియా తన లేఖలో తెలిపారని శ్రీ చావన్ అన్నారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వాన్ని యేర్పాటు చేసే బాధ్యత తీసుకోవడానికి తాను ఇష్టపడటం లేదని, సుఖాడియా రాష్ట్ర గవర్నర్‌కు చెప్పారని ఆయన అన్నారు.

గత 10 రోజుల కాలంలో ప్రతిపక్షాల కల్లోలం పరిణామంగా 9 మంది మరణించారనీ, పోలీసు అధికారులతోసహా అనేకమంది గాయపడ్డారని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో సహా 150 మంది పోలీసు అధికారులు, పదితరులు గాయపడ్డారనీ, వారిలో అనేకమంది పరిస్థితి ప్రమాదంగా వుందనీ ఆయన అన్నారు.

#### శాసనసభ తాత్కాలికంగా రద్దు

రాష్ట్రపతి ప్రకటనప్రకారం రాజస్థాన్ రాష్ట్రశాసనసభ తాత్కాలికంగా రద్దుచేయబడింది. అయితే యింకకాలం రద్దుచేశారో ప్రకటనలో తెలియచేయబడలేదు.

రాజ్యాంగపద్ధతి ప్రకారం మొదటి దపా ఆరుమాసాలపాటు రాష్ట్రపాలన సభను రద్దు చేయవచ్చునని శ్రీ చావన్ పత్రికల వారితో సంభాషిస్తూ అన్నారు.

అయితే ఈరద్దును మూడు సంవత్సరాల వరకు పొడిగించ వచ్చునని అన్నారు.

### సుకర్నో పదవీచ్యుతి

#### పెకింగ్ రేడియో విమర్శ

టోక్యో, మార్చి 14

సుకర్నో అధికారాలన్నింటినీ లాగివేయడంతో ఇండొనేషియాలో అధికారాన్ని హస్తగతం చేయబోతున్న సైనిక బృంద పాలస్థ విజయరూపం త్వరలో పరిణమించి అని పెకింగ్ రేడియో నేడు వ్యాఖ్యానించింది.

ఆదివారంనాడు కాంగ్రెస్ చేసిన నిర్ణయం సుహర్తోనుసూతాయన్ మిలటరీ సైనిక బృందా జరిపిన అక్రమ చర్యకు ఆమోద ముద్ర వేయడమే అని ఆ రేడియో విమర్శించింది.

### కేంద్రంలో కుమ్ములాట

#### కొనసాగుతుందని పరిశీలకుల భావన

(ఐ పి ఏ. విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 14

కేంద్ర మంత్రివర్గంలో కుమ్ములాట తప్పదని ఐ. పి. ఏ. ప్రత్యేక విలేకరి వ్యాఖ్యానిస్తున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్‌ని ఇందిరా గాంధీ మంత్రివర్గంలోకి జేర్చించడానికి శ్రీ కామరాజ్ జరిపిన ప్రయత్నంలో పెద్ద సన్నాగం ఉందని. శ్రీ చావన్‌కు, శ్రీమతి ఇందిరా గాంధీకి మధ్య గంధి కొట్టడంకోసం శ్రీ కామరాజ్ ప్రయత్నించారని. ఇందిరా గాంధీ బృందంలో కొందరు, ముఖ్యంగా శ్రీ అశోక్ మెహతా విమర్శించినట్టు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ కాంగ్రెస్‌సంస్థలో ఐక్యత సాధించగలిగినట్టు పైకి కన్పిస్తున్నప్పటికీ, కేంద్ర మంత్రివర్గంలో కుమ్ములాటలు తప్పవని చెప్పవచ్చు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఏమిచేసినా తనకు "సంతృప్తికరమే"నని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ కొత్త మంత్రివర్గ నిర్మాణంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డిని మంత్రివర్గం నుంచి ఎందుకు తగ్గించారు. అన్న ప్రశ్నకు శ్రీ కామరాజ్ సమాధానమిస్తూ, ఆ ప్రశ్న ప్రధాన మంత్రిని అడగవలసినదని అన్నారు.

నిన్న శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్న వారిలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. మాజీ కేంద్ర మంత్రి సంజీవరెడ్డి, కొత్తగా కేంద్ర మంత్రివర్గంలో చేరిన డాక్టర్ చెన్నారెడ్డి వున్నారు.

కేంద్ర మంత్రివర్గంలో ఉపప్రధాని మురార్జీదేశాయ్ మాట ఏమేరకు నలుగురికి మించిలేదని. మిగతావారంతా శ్రీమతి ఇందిరాగాంధీ వర్గానికి చెందినవారేనని ఢిల్లీ రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో

### దేశం రోసిన కాంగ్రెసుకు తిరిగి పట్టం

#### సి. బి గుప్తా నాయకత్వాన పదముగ్గురు మంత్రుల పదవీ స్వీకారం ప్రతిపక్షాల నిరసన

లక్నో, మార్చి 14

శ్రీ సి బి గుప్తా నాయకత్వాన పదముగ్గురు సభ్యులున్న కాంగ్రెస్ మంత్రివర్గ ఉత్తర ప్రదేశ్‌లో ఈ రోజు ఉదయం ప్రమాణస్వీకారం చేసింది.

### 15వ తేదీన నిరసన దినం

#### ఐక్యసంఘటన నిర్ణయం

లక్నో, మార్చి 13

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాస్ ప్రజాస్వామ్య వ్యతిరేకమన్యాయ పద్ధతుల నిరసనగా మార్చి 15 న విచారదినం జరుపవలసిందిగా, సంయుక్తదళ్ నేడిక్కడ జరిగిన సమావేశంలో నిశ్చయించింది.

మంత్రివర్గాన్ని యేర్పాటుచేయవలసిందిగా కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తాను ఆహ్వానించడంద్వారా గవర్నర్ ప్రజాతంత్ర వ్యతిరేకంగా ప్రవర్తించడాన్ని యీ సమావేశం ఒక తీర్మానంలో తెలిసింది.

మార్చి 15 న సమ్మెలు, ప్రదర్శనలు, బహిరంగసభలు నిర్వహించి విజయవంతం చేయవలసిందిగా సంయుక్తదళ్ అన్ని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

### జనసంఘ్ ప్రధాన కార్యదర్శి గంగాభక్తసింగ్ ప్రకటన

రాష్ట్ర జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ గంగాభక్తసింగ్ ఇలాంటి ప్రకటన యిస్తూ ప్రజలు యీ అన్యాయాన్ని యెన్నటికీ సహించరని తెలిపారు.

### సోవియట్‌చే 147 వ కాస్మోస్

మాస్కో, మార్చి 14

అంతరిక్షంలో శాస్త్ర పరిశోధనల నిమిత్తం 147 వ కాస్మోస్‌ను సోవియట్ యూనియన్ నిన్న ప్రయోగించినదని 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

### ఇందిరాగాంధీకి సింజర్ సందేశం

న్యూఢిల్లీ, మార్చి 13

భారతప్రజలు తిరిగి మిమ్ములను ప్రధానిగా ఎన్నుకున్నందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో శ్రీమతులైన పరిణామాలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో మీరు ఎన్నికకావడం ప్రముఖమైన విషయం. భారత ప్రజలకు, మీకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను."

### తాత్కాలిక స్పీకర్‌గా సేఠ్ గోవిందదాస్

న్యూఢిల్లీ, మార్చి 13

మార్చి 16 నుండి స్పీకర్ ఎన్నిక జరిగేంతవరకు లోక్‌సభ స్పీకరుగా శ్రీ సేఠ్ గోవిందదాస్ వ్యవహరిస్తారని రాష్ట్రపతి ప్రకటించారు.

శ్రీయుతులు సేఠ్ గోవిందదాస్, హోం దాదువా, ఎన్. ఆర్. రేడ్, ఎం. తియులలావులలో ఎవరి ఎదుటనైనా లోక్‌సభ సభ్యులప్రమాణ స్వీకారం చేయవచ్చునని కూడా రాష్ట్రపతి తన ప్రకటనలో పేర్కొన్నారు.

### హిమాచల్ మంత్రివర్గంచే ప్రమాణ స్వీకారం

సిమ్లా, మార్చి 14

హిమాచల్‌లో డాక్టర్ వర్మాత్ నాయకత్వాన ముగురితో ఏర్పడిన మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేసింది.

### కోసిగిన్, బ్రెజ్నెవ్‌ల భారత్ పర్యటన

#### ఏప్రిల్‌లో సంభవం

(ఐ. సి. ఏ. విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 14

వచ్చే ఏప్రిల్‌లో సోవియట్ ప్రధాని కోసిగిన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, బ్రెజ్నెవ్‌లు పదిరోజుల పాటు భారతదేశంలో పర్యటించవలసిన వస్తుంది.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన పశ్చిమ బెంగాల్, కేరళ, మద్రాసు రాష్ట్రాలను కూడా వారు సందర్శించే ప్రాంతాలలో చేర్చారు.

ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ ఎల్. కె. యూ ఇటీవల మాస్కో వెళ్ళినప్పుడు, బ్రెజ్నెవ్‌కూడా ప్రధాని కోసిగిన్‌తోపాటు భారతదేశం సందర్శించాలని ప్రత్యేక ఆహ్వానాన్ని భారత ప్రభుత్వం పంపినదని తెలుస్తున్నది.

### పంజాబ్ మంత్రుల శాఖల విభజన

చండీఘర్, మార్చి 14

పంజాబ్ కాంగ్రెసేతర మంత్రివర్గంలో, వివిధ మంత్రుల మధ్య శాఖల విభజన ఈ రోజు జరిగింది. విభజన ఇలా వుంది.

శ్రీ గుర్నాంసింగ్: ముఖ్యమంత్రి, సాధారణ పరిపాలనా, హోమ్, రవాణా, జైళ్ళు పార్లమెంటరీ వ్యవహారాలు.

డాక్టర్ జగదీష్ ప్రకాష్, ఆర్థిక పరిశీలనలు, ప్రణాళిక, ఎక్సైజ్ పన్నులు, స్థానిక స్వపరిపాలన, ఆరోగ్యం, జిల్లా పరిషత్తులు, పారిశ్రామిక రక్షణ, పారిశ్రామిక సహకార సంస్థలు, చిన్న మొత్తాల పొదుపు, గణాంకాలు.

శ్రీ లక్ష్మీచంద్‌సింగ్‌గిల్: విద్య, ఇరిగేషన్, విద్యుత్, భవనాలు రోడ్లు, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, సాంకేతిక విద్య, టౌన్ ప్లానింగ్.

మేజర్ జనరల్ రాజేంద్రసింగ్: రెవిన్యూ ఆహారం, సహకారం, వ్యవసాయం, సహకార సంఘాలు, పంచాయితీ రాజ్, అటవీ, పశుసంవర్ధన, చేపలు, క్రీడలు, సివిల్ సప్లిస్, పునరావాసం.

ఏ. ఆర్. భగోలియా: కార్మికులు, లైటింగ్, ముఖ్యమైన పేటల నిర్మాణాలు, నాణ్యత సంక్షేమం, రాజకీయ బాధితుల సంక్షేమం, ప్రకాశంబంధాలు, పర్యాటక యాత్రలు, సాంస్కృతికశాఖ.

### ఫ్రెంచి జాతీయ అసెంబ్లీలో పార్టీ బలాబలాలు

పారిస్, మార్చి 14

మొన్న ఆదివారంనాడు ఫ్రాన్స్‌లో జాతీయ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో అతివాద పక్షాల బలం బాగా పెరిగింది.

జాతీయ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు ఇవి:

| | |
|---|---|
| మొత్తం స్థానాలు: | 436 |
| ప్రకటించిన వలితాలు: | 435 |
| గాల్లిస్టులు: | 244 |
| సోషలిస్టు సమాఖ్య: | 116 |
| కమ్యూనిస్టులు: | 73 |
| డెమొక్రాటిక్ సెంటర్: | 27 |
| ఇండిపెండెంట్ కన్సర్వేటివ్‌లు: | 15 |
| ఇతర అభ్యర్థులు: | 10 |

### ప్రతిపక్ష నాయకులతో ప్రధాని సమావేశం

#### ఈ రోజే

న్యూఢిల్లీ, మార్చి 14

ప్రధాని శ్రీమతి గాంధీ నేడు ఉదయం లోక్‌సభలోని విపక్ష ప్రతిపక్ష నాయకులతో సమావేశంఅయింది. పార్లమెంటు వ్యవహారాల గురించి. కేంద్ర - రాష్ట్ర సంబంధాల గురించి చర్చించబడుతున్నాయి.

కాంగ్రెసేతర మంత్రివర్గం ఆవిర్భావం

### మంత్రుల ఆస్తిపాస్తుల వివరాల వెల్లడి

#### బీహార్ మంత్రివర్గం నిర్ణయం

పాట్నా, మార్చి 14

బీహార్‌లో ఏర్పడిన కొత్త కాంగ్రెసేతర మంత్రివర్గ సభ్యులంతా తమ ఆస్తిపాస్తుల గురించిన సమాచార మంతటినీ బహిరంగంగా ప్రకటించడానికి నిర్ణయించారు.

యస్. యస్. పి.కి చెందిన మంత్రివర్గంలోని సభ్యుడు శ్రీ రామానంద తివారీ నేడీ విషయాన్ని పత్రికలవారికి తెలియజేశారు.

రేపు ప్రారంభం అవుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశం సందర్భంలోనే మంత్రులంతా తమకు సంబంధించిన ఆస్తిపాస్తుల వివరాలను ప్రకటిస్తారని ఆయన చెప్పారు.

### అంబటిపేటలో యువజనసంఘ స్థాపన

హైదరాబాదు, మార్చి 13

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, జాతీయ సమైక్యతలను పరిరక్షించవలసిన బాధ్యత యువకులపైనగలదనీ, అందుచేత వారు తమ బాధ్యతలను గుర్తించి మెలగవలసి వుందనీ మార్చి 11 న అంబటిపేటలో జరిగిన సమావేశంలో నగర ప్రజాస్వామిక యువజన సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమావేశానికి శ్రీ సత్తెయ్య అధ్యక్షత వహించారు. యువజన సంస్థ ప్రాముఖ్యాన్ని, లక్ష్యాలను ఆయన వివరించారు. అంబటిపేట యువకుల నగర ప్రజాస్వామిక యువజన సంస్థ శాఖగా సంఘాన్ని ఏర్పరచుకోవాలని నిర్ణయించడం జరుగుతుంది అని ఆ. రేడియో వివరించింది.

### పెకింగ్ డైలీ

#### రెడ్ ఆర్మీ స్వాధీనం

లోక్యో, మార్చి 13

మావో అనుకూల పత్రిక "పెకింగ్ డైలీ"ని రెడ్ ఆర్మీ స్వాధీనం చేసుకున్నదని, జపాన్ వార్తా పత్రిక అసాహీ షింబున్ పెకింగ్ విలేకరి తెలియచేశారు.

పెకింగ్‌లోని గోడ వార్త పత్రికలు తమ విషయాన్ని ప్రకటించాయని ఆ విలేకరి తెలిపారు.

క్రీడారంగం

### వాలీబాల్ పోటీలో ఆంధ్రుల ఘనవిజయం

#### వరుసగా మూడోసారి ఛాంపియన్ షిప్పు

మాట్టెంటా, (అస్సాం) మార్చి 13.

ఆంధ్ర జట్టు వరుసగా మూడోసారి వాలీబాల్ ఛాంపియన్ షిప్పును సంపాదించింది.

నిన్న ఇక్కడ జరిగిన ఫైనల్స్‌లో ఆంధ్ర జట్టు బెంగాల్ జట్టును ఓడించింది.

### సుప్రసిద్ధ క్రికెట్ ఆటగాని మరణం

లండన్, మార్చి 14

సుప్రసిద్ధ వెస్ట్ ఇండీస్ క్రికెట్ ఆటగాడు సర్ ఫ్రాంక్ వరెల్ నిన్న తన 42 వ ఏట జమైకాలోని కింగ్‌స్టన్ నగరంలో మరణించారు.

కొంతకాలంగా ఆయన బ్రాంకైటిస్ జబ్బుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నాడు సర్వాంసుందరంగా
గలగల నవ్వించిననాగేష్
నేడు సైంటిస్టురాజుగా
కడుపుబ్బనవ్విస్తాడు!
ఎర్రగుర్రాడు చిత్రంలో
నువ్వే!
అప్పుడు చూడండి!
మూర్తి
తిరుపతి

### కుతుబ్ షాహీ రాజుల ఆంధ్ర భాషాపోషణ

#### కులీకుతుబ్ షా స్మారకోత్సవాలలో ప్రముఖుల జోహార్లు

హైదరాబాద్, మార్చి 14

కుతుబ్‌షాహీ వంశీయులు, ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని నిర్మించిన ఆ వంశీయుడు కులీ కుతుబ్‌షా తెలుగువారు పట్టి అనుసరించిన ఆదరానికి, ఆయన ఏర్పాటాంలో నెలకొల్పినసౌధం-మసీదు మరి పొందుటకున్నానికి నిన్నటితో ఇక్కడి మూసీనది ఒడ్డుకుతుబ్ షా స్మారక ఉత్సవాల్లో పలువురు ప్రముఖులు జోహార్లు అర్పించారు.

ఇదివరకే - ఆదివారం - ఉర్దూ (ఉమా సామాన్యుల్ఖ) అధ్యక్షుడు మూడు రోజుల పాటుజరిగిన ఈఉత్సవాన్ని నిన్నటి రోజున ప్రత్యేకించి తెలుగువారిగా జరిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు భాషా పండితులు డాక్టర్ చెంచయ్య వెంకటరావు ప్రధాన సభకు అధ్యక్షత వహించారు.

ఆయన కుతుబ్‌షాహీ రాజులు తెలుగు సాహిత్యాభివృద్ధికి చూపిన ఆసక్తిని కొనియాడి, వారి మరణ కావ్యాన్ని ప్రస్తుతించుకొని ప్రసంగించారు. తెలుగుభాష ఎట్లు ఆ రాజుల ఆదరాభిమానాలకు పాత్రమైనదో ఆవివరించారు అనేక కథలను, గాథలను ఉటంకించారు.

డాక్టర్ పాటిబండ్ల మాధవశర్మ కుతుబ్‌షాహీ రాజులు తెలుగు భాషలు రెండింటినీ సమదృష్టితో చూచి వాటి అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు.

పల్లా రెడ్డి అనే ఆయన తెలుగు కవి ఒకాయన ఆంధ్రంలోని ఆయనను రాజుల కీర్తి వర్ణించు రాశారని కూడా ఆయన తెలియజేశారు.

సికింద్రాబాద్ కళాశాల అధ్యాపకులు శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం కూడా సభలో ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దివాకర్ల వేంకటావధాని, తెలుగు భాషాభిమానులు, ఎందరెందరో, రచయితలు పాల్గొన్నారు. యీ ఉత్సవానికి హాజరైనారు.

# విశాలాంధ్ర

## కొత్తగా గ్రహించింది లేదు, పాతది మరచిపోయింది లేదు

ప్రదేశ్ మార్క్సిస్టు కమిటీ చేసిన ఎన్నికలసమీక్ష చూసినా, ఆపార్టీ నాయకులు పత్రికాగోష్ఠిలో వెలిబుచ్చిన అభిప్రాయాలుచూసినా ఎన్నికలనుండి మార్క్సిస్టు నాయకత్వం సరియైన గుణపాఠాలను గ్రహించ లేదనే చెప్పవలసి వుంది.

తప్పనిసరై ఈనాడుమార్క్సిస్టు నాయకత్వం కొన్ని అంశాలను మాటమాత్రంగా అంగీకరిస్తున్నది.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య ఎన్నికల ఒప్పందం కుదిరి ఉంటే ఆంధ్రలో సైతం కాంగ్రెసును మైనారిటీ పార్టీగా చేసి ఉండేవారమని, ఆంధ్రదేశంలో ఏఒక్క ప్రతిపక్షపార్టీ తన స్వంత బలంపైననే ఆధారపడి కాంగ్రెసును ఓడించగల స్థితిలోలేదు అనేది మొదటి అంశం,

ఆంధ్రలో కాంగ్రెసు తిరిగి గెలుపొందటానికి కారణం, ఆపార్టీ గొప్పతనం కాదనీ, ఆంధ్రలో సైతం కాంగ్రెసు పరిపాలనపట్ల ప్రజానీకంలో తీవ్ర అసంతృప్తి ఉన్నదని, ప్రతిపక్షపార్టీల అనైక్యతవల్లనే ఆంధ్రలో తిరిగి కాంగ్రెసు గెలుపొందిందని అంగీకరించటం రెండో అంశం.

ఆంధ్రలో కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువేలేదని, ఐక్యత ఉన్నా కాంగ్రెసును ఓడించటం సాధ్యం కాదని, చీలిక వల్ల వెల్లువ వెనక్కు పోయిందనటం సరికాదని మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి లోగడ చేసిన సూత్రీకరణలకు, పై సూత్రీకరణకు వ్యత్యాసం స్పష్టమే.

కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో మార్క్సిస్టు పార్టీకున్న మొగ్గు ఆంధ్రలోలేదని ఆ పార్టీ నాయకులు పత్రికా గోష్ఠిలో నేడుఅంగీకరించటం మరోగమనార్హమైన విషయం.

పై అంశాలన్నింటినీ పైకి అంగీకరిస్తున్నా, ఆంధ్రలో కాంగ్రెస్ విజయానికి ప్రతిపక్షాల ఓటమికి, తమ విచ్ఛిన్నకర విధానాలే ముఖ్య కారణమనే గుర్తింపుమాత్రం మార్క్సిస్టు నాయకత్వంలో నేటికీ లేదు పై పెచ్చు ఇందుకు బాధ్యతంతా కమ్యూనిస్టుపార్టీదేనని, శక్తికిమించిన స్థానాలు కోరటం ద్వారా కమ్యూనిస్టుపార్టీయే ఐక్యతా చర్చలను భగ్నం చేసిందని, అసత్యారోపణలతో, తప్పుడు లెక్కలతో, ఆ పార్టీ తీర్మానం ప్రజలను వక్రమార్గానపెట్టటానికియత్నిస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ విధానాలను "సహేతుకంగా బహిర్గత పరచటమే" ఇక ముందు కూడా తమ కార్యక్రమం అని మార్క్సిస్టు కమిటీ పేర్కొన్నది.

సీట్ల పంపిణీ విషయమై జరిగిన సుదీర్ఘ చర్చలను శ్రద్ధగా పరికించిన ప్రతి ఒక్కరికీ ఒక విషయం స్పష్టమౌతుంది.

కమ్యూనిస్టుపార్టీచేసిన తుది ప్రతిపాదనలను,ఎన్నికలఫలితాలనుపరిశీలించినట్లయితే, ఒక్కఅనంతపురం జిల్లాలోను, నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడెంస్థానం విషయంలో మినహా మిగతాజిల్లాల,స్థానాల విషయంలో, కమ్యూనిస్టుపార్టీ అంచనాలేవాస్తవానికిదగ్గరగాఉన్నాయి మార్క్సిస్టుపార్టీ అంచనాలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయి

ఆఖరు చర్చలలో తమకు కావాలని పట్టుబట్టిన నియోజకవర్గాలలో ఏమేరకు మార్క్సిస్టు పార్టీ డిపాజిట్లు పోగొట్టుకోగా, కమ్యూనిస్టుపార్టీ తనకు కావాలని పట్టుబట్టిన మేరకు మార్క్సిస్టు పార్టీ డిపాజిట్లు పోగొట్టుకుంది

మార్క్సిస్టుపార్టీ పోటీపలన తమకు బలమైన ఎనిమిది స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. ఇందుకు ప్రతిగా కమ్యూనిస్టుపార్టీ పోటీపలనఆయిదు స్థానాలలో మాత్రమే మార్క్సిస్టు పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు కనుక తమ ఓటమికి కమ్యూనిస్టు పార్టీ ఎత్తుగడలే కారణమని మార్క్సిస్టుపార్టీ వారు నిందించడం మాత్రం సరికాదు. ఆమాట అనవలసింది కమ్యూనిస్టుపార్టీ.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వం ఆ విధంగా ఎందుకని గొంతెమ్మ కోర్కెలు కోరిందనేది ముఖ్య విషయం, వారి ఎత్తుగడలన్నింటికీ కీలకమైన రాజకీయ విధానం అందులో ఇమిడి వుంది.

కేరళమధ్యంతర ఎన్నికలలోవలె ఆంధ్రలో కూడా కమ్యూనిస్టుపార్టీని ఓడించటమే తమ ప్రధాన కర్తవ్యంగా ఆ నాయకత్వం చేపట్టింది. జనశక్తివ్రాతలు, ఆపార్టీనాయకుల ప్రసంగాలనుండి ఈ అంశాన్ని నిరూపించటానికి ఎన్నైనా ఉదహరణ లివ్వవచ్చు.

తామలాభావించలేదని, కాంగ్రెసును ప్రధాన శత్రువుగానూ, కమ్యూనిస్టుపార్టీ రెండవ శత్రువుగాను భావించామని నేడు ఆపార్టీ నాయకులునేడుప్రకటించవచ్చుగాక కాని ఆంధ్రలో ఆనాయకుల ప్రచారంతీరు, ఉపన్యాసాలు, వ్రాతలు ప్రత్యక్షంగా పరికించిన ఏ వ్యక్తిని కూడాపై ప్రకటనలు నమ్మించలేవు. కమ్యూనిస్టుపార్టీని ఈ ఎన్నికలలో ఓడిస్తాం అదే మాధ్యేయం అని ఆ పార్టీ నాయకులు రాష్ట్రం నలుమూలలపదేపదే చేసిన పునరుద్ఘాటనలు జ్ఞాపక శక్తిగల ప్రతి ఒక్కరి చెవులలోనూ గింగురుమంటూనే ఉన్నాయి.

ఆ లక్ష్యంలో వారు పూర్తిగా విఫలులైనారు, తాము సైతం 9 స్థానాలతో తృప్తి పడవలసిన స్థితి చేజేతులా కొనితెచ్చుకున్నారు, కేరళ బెంగాల్‌లోవలె ఆంధ్రలో తమకు మొగ్గు లేదు అని నేడు మాటలలోనైనా అంగీకరిస్తున్నారు. మంచిదే.

కాని ఇది తప్పనిసరై మాటలలో అంగీకరించటమే తప్ప ఏ రాజకీయవిధానాలు తమనుఅట్టిపొరపాటు ఎత్తుగడలలోకి దింపాయో వాటిని మాత్రం ఆ నాయకత్వం నేటికీ గుర్తించటం లేదు.

గుంటూరు జిల్లాలో అన్ని స్థానాల విషయంలోనూ స్వతంత్ర పార్టీతో తమకు ఒప్పందం కుదిరిందని ఆ నాయకత్వం అంగీకరిస్తున్నది. ఐనప్పటికీ, గుంటూరుజిల్లాలో వారికి ఒక్క స్థానమూ ఎందుకు రాలేదు? కమ్యూనిస్టుపార్టీ తమ విజయాలను చెడగొట్టిందని వారునిందించవచ్చు. కాని అసలు కారణం వేరేఉన్నది

ప్రజా పీడకులైన భూస్వాములతో కలిసి, స్వతంత్రపార్టీ జండాలతో, నినాదాలతో ఒకే వేదికపై మార్క్సిస్టుపార్టీ జండాను, నినాదాలను కలిపి మార్క్సిస్టు నాయకత్వం చేసిన ప్రచారం పీడిత ప్రజానీకంలో తీవ్ర అసంతృప్తి కలిగించింది. ఈ విడ్డూరపు కలయికను విస్మయపడిన పీడిత ప్రజానీకం నిస్పృహతో కాంగ్రెసు అభ్యర్థులవైపు మొగ్గు చూపింది.

ఈ వాస్తవాన్ని మార్క్సిస్టు నాయకత్వం మాటమాత్రం కూడా గుర్తించటం లేదు

కమ్యూనిస్టుపార్టీని కాంగ్రెస్ పార్టీగా నేటికీ ఆ నాయకత్వం గుర్తించడట. కమ్యూనిస్టుపార్టీని వామపక్ష పార్టీగాపేర్కొనటానికి సైతం వారికినోరురావటం లేదు రెండూసోదరపార్టీలేగదాఅని ఒకవిలేకరి ప్రశ్నించగా,కాదుకాదు అని ఆ పార్టీ నాయకులు రెట్టించి నిరాకరించటంలోనే,వారి అసహనవైఖరి వ్యక్తమౌతున్నది.

కొన్ని చారిత్రిక కారణాలవల్ల రెండు కమ్యూనిస్టుపార్టీలు భారతదేశంలో పనిచేస్తున్నాయని, అంగీకరిస్తేనే వారి రాజకీయ విధానం, చీలిక సిద్ధాంతం, కమ్యూనిస్టుపార్టీ పట్ల రెచ్చగొట్టిన ద్వేషం అంతా తుప్పుకూలి పోతుందని వారు భయపడుతున్నారు, ఇందువల్లనే కమ్యూనిస్టు ఉద్యమంలోని రెండు విభాగాలను పీలైనంత దూరంగా ఉంచాలని వారియత్నం, 'రివిజనిజం' పేరుతో కమ్యూనిస్టుపార్టీపై నిత్యమూ దాడిచేస్తూ ఉండాలని వారి తాపత్రయం, తామొక్కరమేఖచ్చితమైనకాంగ్రెస్ వ్యతిరేకపార్టీగా భావించుతూ తెచ్చిపెట్టుకున్న అహంకారం, ఆపార్టీ నాయకత్వానికి ఇంకా వదలలేదు ఈ అపసవ్యధోరణులు కొనసాగుతున్నంతవరకూ, ఆపార్టీ నాయకత్వం అనుసరించే ఎత్తుగడలలో ఏట్టిమార్పూ ఉండబోదు.

దేశవ్యాపితంగా తమ ఎన్నికల ఎత్తుగడలు సరైనవని ఫలితాలు నిరూపించినట్లు ఆ నాయకత్వం చెప్పుకోవటం కూడా పూర్తిగా అవాస్తవం.

కేరళ, బెంగాల్‌లో మాత్రమే మార్క్సిస్టుపార్టీకి బలమున్నదని నిరూపితమైంది. వారు సాధించిన సీట్లుగాని. ఓట్లుగాని ప్రధానంగా పై రెండు రాష్ట్రాలలోనే ఇందుకు విరుద్ధంగా కమ్యూనిస్టుపార్టీ దేశం లోని దాదాపుఅన్నిరాష్ట్రాలలోనూ వ్యాపించి, అఖిలభారత పార్టీగా రూపొందింది. లోకసభలో కమ్యూనిస్టుపార్టీకి 25 స్థానాలు, 73 లక్షల ఓట్లు రాగా, మార్క్సిస్టు పార్టీకి 19 స్థానాలు, 64 లక్షల ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఇంతేకాదు, మార్క్సిస్టుపార్టీ రాజకీయ అంచనాలు పెక్కు రాష్ట్రాలలో తల్లక్రిందులైనాయి.

బెంగాల్‌లో, కాంగ్రెసు స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచటం సాధ్యంకాదు అనే ప్రాతిపదికపై వారి ఎన్నికల ఎత్తుగడలన్నీ రూపొందాయి ఫలితాలువారి ఎత్తుగడలన్నిటినీ తప్పని నిరూపించాయి. విధిలేకవారు తమ వైఖరిని మార్చుకుని, ఐక్యసంఘటన ప్రభుత్వంలో చేరారు,

దేశవ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీని తుడిచిపెట్టగలమనీ, ఎన్నికల అనంతరం ఒకేఒక కమ్యూనిస్టుపార్టీ ఉంటుందని ఆపార్టీ అగ్ర నాయకులు ప్రగల్భాలు పల్కారు. ఆమాటలన్నీ నేడు నీటిమూటలైయాయి.

కనుక ఏ విధంగా చూసినా మార్క్సిస్టుపార్టీ నాయకత్వం అనుసరించిన, విధానమూ, ఎత్తుగడలు పూర్తిగా తప్పని ఎన్నికలు కంటోక్తిగానిరూపిస్తున్నాయి

ఈ వాస్తవాలను, అందుకు కారణభూతమైన తమ ఎత్తుగడలను, అందుకు ప్రాతిపదిక ఐన తమ రాజకీయ విధానాలలోని లోటుపాట్లను రాజకీయాలను మార్క్సిస్టు నాయకత్వంగుర్తిస్తేనే వారు ఆత్మవిమర్శన చేసుకున్నట్లు అట్టి సూచనలేవీ వారి పొలిట్ బ్యూరో తీర్మానంలోగాని ప్రదేశ్ కమిటీ తీర్మానంలోగాని కనిపించటంలేదు

# రాజస్థానలో రాష్ట్రపతి పాలన

రాజస్థాన్ పరిపాలనను హస్తగతం చేసుకోవాలని కేంద్రమంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. రాజస్థాన్ అసెంబ్లీని తాత్కాలికంగా రద్దుచేసేప్రభుత్వప్రకటనపై రాష్ట్రపతి సంతకం చేశారని హోంశాఖ మంత్రి శ్రీ చావన్ 13వ తేదీ రాత్రి వెల్లడించారు.

జనరల్ ఎన్నికల్లో ప్రజాభీష్టం వ్యక్తమయి పట్టుమని ఇరవై రోజులైనా పూర్తికాలేదు. రాజస్థాన్ ప్రజలుకాంగ్రెస్‌పార్టీనితిరస్కరించి, కాంగ్రెసు పరిపాలనపై తమ తీర్పు యిచ్చారు, 184 గురు సభ్యులుగల శాసనసభలో కాంగ్రెసుపార్టీ బలం 89 మాత్రమే. ఇండిపెండెంట్లతో కలుపుకొని ప్రతిపక్షాల సంఖ్యా బలం 91. ఐనా కాంగ్రెసుపార్టీ తాను ప్రతిపక్షంగా వుండి ఇతర పార్టీలకు మంత్రివర్గ మేర్పరచే అవకాశమిచ్చేందుకు సంసిద్ధం కాలేదు కాంగ్రెస్‌పార్టీతో ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన ఇండిపెండెంటు అభ్యర్థులను కొనివేసేందుకు, తమకే మెజారిటీ వున్నట్లుగా బూకరించేందుకు తయారైంది.

గవర్నరుసైతం పక్షపాతంగా వ్యవహరించి, కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ సుఖాడియానే మంత్రివర్గం ఏర్పరచవలసిందిగా ఆహ్వానించారు దీనితో ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించిన ప్రతిపక్షాలన్నీ గవర్నరుచర్యను నిశితంగా ఖండించాయి రాజధాని నగరం జైపూర్‌లో ప్రారంభమైన అసమ్మతి ప్రదర్శనలను నిషేధపుటుత్తరువులతోనూ తుపాకీ కాల్పులతోనూ అణచివేయడానికి ప్రభుత్వం పూనుకుంది. ఐనా ప్రజానీకంలో వ్యక్తమవుతున్న క్రోధాగ్నిని చల్లార్చడం సాధ్యం కాదని తేలిపోయింది.

దీనితో సుఖాడియా కేంద్రంలో వున్న తమ కాంగ్రెసు మంత్రివర్గం శరణుజొచ్చాడు తమ పార్టీ పెత్తనాన్ని పరోక్షంగా కాపాడేందుకే రాష్ట్రపతి పరిపాలనను కేంద్రం కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్‌లో విధించిందనిహోం మంత్రి ప్రకటనవల్లనే కరతలామలక మవుతున్నది

రాజస్థాన్ అసెంబ్లీలో తనకు మెజారిటీ వున్నప్పటికీ రాష్ట్రంలో ప్రస్తుతమున్న శాంతి భద్రతల దృష్ట్యా తాను మంత్రివర్గాన్ని ఏర్పరచే బాధ్యతను తీసుకోజాలనని కాంగ్రెసు పార్టీ నాయకుడు సుఖాడియా గవర్నరుకు తెలియజేశాడట. అందుచేతనే రాజస్థాన్ పరిపాలనను హస్తగతం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని హోం మంత్రి చావన్ అంటున్నారు

అంతేకాదు. రాజస్థాన్ శాసనసభను తాత్కాలికంగా రద్దుచేశామనీ, రాష్ట్రపతి పాలన పేరుతో కేంద్రంలోని కాంగ్రెసుమంత్రివర్గమే బాధ్యత వహించుతుందనీ కూడా చావన్ ప్రకటన తెలుపుతోంది.

రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనేందుకు మాత్రమే రాజస్థాన్ అసెంబ్లీ సభ్యులకు అవకాశముంటుంది. ప్రస్తుత ప్రభుత్వ హుకుం ఆరు నెలల వరకూ, వుంటుందనీ, మూడేళ్ల వరకూ ఈ హుకుమ్‌ను పొడిగించుతూ ప్రజా ప్రతినిధులతో నిమిత్తం లేకుండా రాష్ట్రపతి పాలన కొనసాగించేందుకు వీలుందనీ కూడ హోం మంత్రి చెప్పుకున్నారు.

ఎన్నికల్లో ఓడిపోయినా. దొడ్డిదారిన కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పరచే పన్నాగాలను ఈసడించుతూ జరిగిన రాజస్థాన్ ప్రజా ప్రదర్శనలు తీవ్రరూపం ధరించిన మాట వాస్తవమే వాటిలో 150 మంది పోలీసు అధికారులు గాయపడ్డారనీ, తదనంతర పోలీసు చర్యలవల్ల ఇతరులు 50 మంది గాయపడ్డారనీ చెబుతూ, శాంతి భద్రతల రక్షణ నిమిత్తం రాజస్థాన్ పరిపాలన బాధ్యతను కేంద్ర ప్రభుత్వంవహించాల్సివచ్చినట్లుగా చావన్ చెబుతున్నారు తమ చర్యలను సమర్థించు కునేందుకు చెబుతున్న కుంటి సాకులుగానే మంత్రి వాదనలను ప్రజాస్వామ్య వాదులంతా పరిగణించుతారు.

ఏమంటే ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చేయకుండా, తిరిగి కాంగ్రెసు మంత్రివర్గాన్ని గద్దెఎక్కించే కుట్రను భగ్నం చేసేందుకే ప్రజా ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి కాబట్టి ఆ శాంతి ఏర్పడటానికి కాంగ్రెసువారి పన్నాగమే కారణం. దానికి స్వస్తి చెపితే వాటంతటవే శాంతియుత పరిస్థితులు ఏర్పడిపుండేవి అలాగాక ప్రజలచే ఎన్నుకోబడిన శాసన సభను రద్దుచేయడం గర్హనీయం. రాష్ట్రపతి పాలన పేరుతో పరోక్షంగా కాంగ్రెసు పెత్తనాన్ని పునః ప్రతిష్ఠించేందుకు జరుగుతున్న దుష్ట యత్నంగానే ప్రజానీకం ఎంచుతుంది.

కాబట్టి రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన ఏర్పరుస్తూ ఇందిరగాంధి మంత్రివర్గ నిరంకుశ చర్యను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించుతారు. ఇప్పటికైనా కేంద్రం తన తప్పును గుర్తించి, ప్రతిపక్షాలకు సంత్రివర్గం ఏర్పరచే అవకాశమివ్వడం ఒకటే ప్రజాతంత్ర మార్గం.

అట్టి మార్గాన్ని చేపట్టవలసిందిగా ప్రజలంతా ఎలుగెత్తి చాటగలరని విశ్వసించుతున్నాం.

స్వెట్లానా పరారీ తెరవెనుక గాథ

# దినేష్‌సింగ్ పాత్ర

## విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా ఆందోళన

(ఐ పి ఏ విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 14

స్టాలిన్ కుమార్తె స్వెట్లానా పశ్చిమ దేశాలకు పారిపోవడంలో కేంద్ర మంత్రి శ్రీ దినేష్‌సింగ్ పాత్ర ఏమంత తక్కువకాదని తెలుస్తున్నది.

ఈ పరిణామం విదేశాంగ మంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లాను ఆందోళన కల్గిస్తున్నట్లు కూడా ఇక్కడి రాజకీయ వర్గాలవారు చెప్పుకుంటున్నారు.

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో ద్వితీయ కార్యదర్శిగా పనిచేస్తున్న అమెరికా గూఢచారిశాఖ ఏజెంట్ రాబర్ట్ రాయబీ స్టాలిన్ కుమార్తె స్వెట్లానాను వెంటపెట్టుకొని, ఢిల్లీనుంచి రొంగచాటుగా రోమ్ తీసుకువెళ్ళారు.

### పరారీ తెరవెనుక గాథ

ఈ పరారీ తెరవెనుక గాథను గురించి విచారించగా, ఈ క్రింది విషయాలు వెల్లడైనవి.

స్వెట్లానా తన భర్త అస్తికలను భారతదేశానికి కొనిపోయే నిమిత్తం గత నవంబరులో పాస్‌పోర్టు కోసం మాస్కోలో దరఖాస్తు చాలులు చేసింది.

స్వెట్లానా మాస్కోలో వివాహమాడిన భారతీయుడు శ్రీ బ్రజేష్‌సింగ్ కేంద్రమంత్రి దినేష్‌సింగ్ దగ్గరి బంధువు, భారతదేశంలో ఆమె బంధువులన్నింటిని తానే భరించగలనని శ్రీ దినేష్‌సింగ్ హామీ పత్రాలు, దానిపై సోవియట్ ప్రభుత్వం ఆమెకు పాస్‌పోర్టు యిచ్చింది.

1966 డిసెంబరు 20 వ తేదీన స్వెట్లానా ఢిల్లీ వచ్చింది. ఆమె ఢిల్లీలో శ్రీ దినేష్‌సింగ్ యింట్లోనే దిగింది. అమెరికా రాయబార కార్యాలయంలోని అమెరికా గూఢచారి శాఖ ఏజెంట్లు శ్రీ దినేష్‌సింగ్ యింట్లోనే ఆమెను కలుసుకొని, ఈ పరారీకి పథకం వేశారు.

మార్చి 6 వ తేదీ రాత్రి సుమారు 2 గంటలకు అమెరికా రాయబార ద్వితీయ కార్యదర్శి రాబర్టు రాయబీతో కలిసి స్వెట్లానా పాలం విమానాశ్రయానికి వెళ్ళింది. రోమ్‌కు వెళ్ళే విమానం ఇక అరగంటలో బయలుదేరుతుందనగా, రాబర్టు రాయబీ రెండు టిక్కెట్లు కొన్నారు. ఆ టిక్కెట్లను శ్రీ దినేష్‌సింగ్ పేరు చెప్పి కొన్నారు.

### స్విట్జర్లాండ్ పోలీసుమంత్రి వెళ్లడి

బెర్నె, మార్చి 13

మూడు నెలలకుపైగా స్టాలిన్ కుమార్తె స్వెట్లానా యిక్కడ వుండడానికి స్విట్జర్లాండ్‌కు యెలాంటి అభ్యంతరం లేదని, పోలీసు శాఖ మంత్రి వాడివిన్ వాన్‌మూస్ చెప్పారు.

గత శనివారం లోపునుండి ఇసేవాకు వచ్చిందనీ, మూడు మాసాలపాటు యాత్ర చేయడానికి అనుమతి యిచ్చామని ఆయన అన్నారు.

ఇంకా ఆమె అక్కడ వుండడానికి మీరు అనుమతిస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఆమె విజ్ఞప్తిచేస్తే పరిశీలించ గలమని ఆయన అన్నారు.

భారతదేశంలో వుండి పోవాలన్నకోర్కె నెరవేరక పోయినందువల్ల ఆమె స్విట్జర్లాండ్‌కు రావడానికి నిశ్చయించింది. ఆమె అమెరికాకు పోవడం సాధ్యంకాదనిఅన్నారు.

### ఫ్లీడర్ల మంత్రివర్గం

బెంగుళూరు, మార్చి 14

మైసూరులో శ్రీ నిజలింగప్ప ఏర్పాటుచేసిన కొత్త మంత్రివర్గంలోని 14 మంది క్యాబినెట్ మంత్రులలోను ఇద్దరు మినహా మిగతా 12 మంది ప్లీడరు పట్టాలు పొందినవారే కావటం విశేషం.

### కొత్త విద్యామంత్రి సందిగ్ధావస్థ

వారణాసి, మార్చి 14

కేంద్ర విద్యామంత్రిగా నియుక్తులైన డాక్టరు త్రిగుణసేన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "నాకేమీ పాలుపోవటంలేదు. ఈ దశలో ఈ కొత్త బాధ్యతను నేను స్వీకరించవలెట్లా?" అనిఅన్నారు.

తనను విద్యా మంత్రిగా నియమించబోతున్న విషయం తనకు తెలియదనీ, తనను సంప్రదించి ఎవరూ సంప్రతించలేదని ఆయన అన్నారు.

"నేను చేయవలసిందెంతోవుంది. ప్రారంభించిన పనులను మధ్యలో ఆపవలెట్లా? కాన్పు కొత్త సవాళ్లు, ప్రాబ్లెమ్లు ప్రారంభించాను" అని ఆయన తనకు ఢిల్లీ నుంచి వచ్చిన శుభవార్తను తెలిపిన విలేకరులతో అన్నారు.

### పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 14

పాత్రికేయులను వృత్తిరీత్యా పరిరక్షణ పట్టం చేయడానికి వీలుగా పునఃపరిశీలన తరగతులు నడపాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నిర్ణయించినందుకు కార్మిక సమాచారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ అభినందనలు తెలియజేశారు.

వివిధ గ్రామాల్లో జరుగుతున్న సంఘటనలు దిన పత్రికలలో ప్రతిబింబించవలసిన అవసరం ఎంతగానో కలదనీ, ఆ కృషిలో సమర్థవంతమైన జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనదనీ అన్నారు.

నేటి ఉదయం జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పై విధంగా చెప్పారు.

ఉపాధ్యక్షులు శ్రీ కె. యస్. సుబ్రహ్మణ్యం మంత్రికి స్వాగతం చెప్పి, రాష్ట్ర స్థాయిలో పాత్రికేయులకు వర్తించవలసిన హక్కుల కమిటీ సౌకర్యాలను జిల్లాల్లోను, ప్రత్యేకించి విజయవాడ వంటి పట్టణాల్లోను పనిచేస్తున్నపాత్రికేయులకు వర్తింపచేయడం లేదని తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన పట్టాలు సక్రమంగా అమలు జరిపించడానికి ఒక ప్రత్యేక కార్మిక శాఖను ఏర్పరచాలనీ, సమాచార శాఖతో సమన్వయపూర్వకంగా పని చేసేందుకు ఆ శాఖ తోడ్పడగలుగుతుందని అన్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థలో స్వేచ్ఛతో కూడిన పత్రికా నిర్వహణకు గల ప్రాముఖ్యతను ప్రధాన కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు వివరించారు.

ప్రజల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పత్రికలు చేసే నిర్మాణాత్మకమైన విమర్శను అందరూ ఆహ్వానిస్తారని చెప్పారు. పత్రికా స్వేచ్ఛపట్ల ప్రభుత్వానికి గల విశ్వాసాన్ని పునరుద్ఘాటించడంద్వారా, ప్రభుత్వం పాత్రికేయుల అభిమానాన్ని చూరగొనగలుగుతుందని చెప్పారు.

సమాచారశాఖను యింకా అభివృద్ధిపరచాల్సిన అవసరంవుందనీ, యింకా నిరక్షరాస్యులైన గ్రామీణ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలను గురించిన సమాచారాన్ని అందజేయడానికి ఏ పద్ధతులు అవలంబించాలో పాత్రికేయులు తెలియజేయాలని మంత్రి కోరారు.

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటామని మంత్రి హామీయిచ్చారు.

పాత్రికేయుల సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను తెలుసుకోడానికి మంత్రి ఉత్సాహం ప్రదర్శించారు, సంఘ కార్యకర్తలను మంత్రికి పరిచయం చేశారు.

### కేరళలో ఖైదీల శిక్షాకాలం తగ్గింపు

తిరువనంతపురం, మార్చి 14

కేరళరాష్ట్రంలోని ఖైదీల కారాగారవాస శిక్షాకాలాన్ని నాలవవంతు తగ్గిస్తూ అయితే ఆ తగ్గింపు మూడుమాసాలకన్నా అధికంగా వుండరాదని తెల్పుతూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ పత్రికా విలేకరులతో నేడిక్కడ అధికారులు తెలియజేశారు.

అయితే పాత నేరస్తులకు ఈ సౌకర్యాలు వర్తింపరు.

### అధికారాలు లేని అధ్యక్షుడుగా సుకర్నో

జనరల్ సుహార్తో వివరణ

సింగపూర్, మార్చి 13

సుకర్నో యికమీదట, ఎటువంటి అధికారాలు లేని అధ్యక్షుడుగా వుంటారని, ఇండోనేషియా కాబ్కాలిక అధ్యక్షుడు జనరల్ సుహార్తో ఈ రోజు దేశప్రజల నుద్దేశించి గావించిన రేడియో ప్రసంగంలో చెప్పారు.

సుకర్నో ఆరోగ్యం చాలా అధ్వాన్నంగా వుందని ఆయన అన్నారు.

మంత్రివర్గ నిర్ణయాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అమలు జరగాలనే దృష్టితో ప్రజా సలహామండలి ఈ నిర్ణయం చేసిందని అన్నారు.

ప్రజాసలహామండలి నిర్ణయం సరియైనదేనని, సుకర్నోను అధ్యక్షపదవినుంచి బర్తరఫ్ చేస్తున్నట్లు సలహామండలి పేర్కొనలేదని చెప్పారు.

సుకర్నో తన బాధ్యతలను నిర్వహించగల్గే స్థితిలో ఇప్పుడు లేరని ఆయనను పరీక్షించిన డాక్టర్లు చెప్పారని సుహార్తో అన్నారు.

ఆహారం, బట్టలవంటి దేశప్రజల కనీసావసరాలను తీర్చటం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని అన్నారు.

దేశాన్ని పీడిస్తున్న ఆర్థిక, తదితర సమస్యల పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న చిక్కుల గురించి ప్రజా సలహా మండలి దర్పణం జరిపిందని అన్నారు.

### మార్చి 15 న సుహార్తోతో సుకర్నో సమావేశం

తన పదవీ బాధ్యతలను అప్పగించడానికి అధ్యక్షులు సుకర్నో 15 వ తేదీన సుహార్తోను కలుసుకుంటారని అధ్యక్షభవనం ప్రతినిధి పత్రికలవారికి చెప్పారు.

సుకర్నో అధికారాలను రద్దు చేస్తూ సలహామండలి తీర్మానంఆమోదించినపెంటనే ఆయన బోగర్‌లోని వేసవి విశ్రాంతి భవనానికి వెళ్ళారు, 15 న తిరిగి జకార్తా వస్తారు.

జనరల్ సుహార్తో ఈ రోజు రాష్ట్ర గవర్నర్లను సమావేశ పరచి, ఎటువంటి అశాంతరాలనయినా ఎదుర్కోవటానికి సైన్యం సిద్ధంగా వుందని చెప్పారు.

జకార్తా యూనివర్సిటీలో ఈ రోజు రేపేల మంది విద్యార్థులు, సుకర్నో అధికారచ్యుతి పట్ల సంతోష సూచకంగా విజయోత్సవాలు జరిపారు. సుకర్నోపై విచారణ జరపాలని కోరారు.

### స్వతంత్ర విదేశాంగ విధానానికి ఆటంకం తొలగిపోయిందట !

సుకర్నో అధికారచ్యుతితో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించేందుకు ఇండోనేషియా కున్న అవరోధం తొలగిపోయినట్లేనని, ఇండోనేషియా పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఎమ్. సాయెబ్ బాస్ అన్నారు.

మక్కా యాత్రకు వెళ్ళేదారిలో కలకత్తా విమానాశ్రయంలో పత్రికల వారితో ప్రసంగిస్తూ, ఆయన ఈ వివరాలు అన్నారు.

"ఇండోనేషియాలో కమ్యూనిస్టులు పూర్తిగా తుడిచిపేయబడ్డారు. "చైనా ఇకమా దేశాన్ని ఏమీ చేయలేదు" అని ఆయన అన్నారు.

### జనరల్ సుహార్తోకు మరణ దండన

అక్టోబరు 5 తిరుగుబాటుకు కారకుడనే ఆరోపణతో

సింగపూర్, మార్చి 14

అక్టోబరు 5 న ఇండోనేషియాలో తిరుగుబాటుకు ప్రధాన కారకుడనే నేరారోపణక్రింద బ్రిగేడియర్ జనరల్ సుహార్తోకు జకార్తా సైనిక న్యాయస్థానం ఈ రోజు మరణ దండన విధించింది.

తిరుగుబాటు వెనుక గల ప్రధాన శక్తి ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ అని న్యాయమూర్తి ఆరోపించారు.

కమ్యూనిస్టుపార్టీ జనరల్ సుహార్తోను పూర్తి విషపూరితం చేసిందని న్యాయమూర్తి అన్నారు. కమ్యూనిస్టుపార్టి విషపూరితం గావించిన సైనికాధికారులో ఇతనొకడని అన్నారు.

ఇండోనేషియా మాజీ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన సుబాంద్రియోకు, అధ్యక్ష భవనం సైనికదళ కమాండర్ అయిన కర్నల్ ఉంటాంగ్‌కు, సైనికవర్గాల అధిపతి ఉమర్ దానికి ఇదివరకే యీ న్యాయస్థానం మరణ దండనలు విధించింది.

3½ గంటలపాటు నడిచిన న్యాయమూర్తి తీర్పు పూర్తి పాఠాన్ని జకార్తా రేడియో దేశప్రజలకు ప్రసారం చేసింది.

కొంతమంది సైనికాధికారులు సుకర్నోకు వ్యతిరేకంగా కుట్రచేస్తే, ఆ కుట్ర నుంచి సుకర్నోను రక్షించడానికే తాను ప్రయత్నించానని సుహార్తో వాదించాడు.

కమ్యూనిస్

# కమ్యూనిస్టు పార్టీని కాంగ్రెసు వ్యతిరేకపార్టీగా ఇప్పుడే గుర్తించరాదు

## పత్రికాగోష్ఠిలో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ బసవపున్నయ్య ధోరణి

విజయవాడ, మార్చి 13

కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలలో కమ్యూనిస్టుపార్టికి భాగస్వామ్యం ఉన్నప్పటికీ కమ్యూనిస్టుపార్టిని కాంగ్రెసు వ్యతిరేకపార్టీగా గుర్తించడమనేది దాని కార్యక్రమ స్వభావంపై ఆ ధారపడి ఉంటుందని, ఇంకా వేచి చూడాలని నేటి సాయంత్రం యిక్కడ పత్రికా గోష్ఠిలో పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ బసవపున్నయ్య ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మార్క్సిస్టుపార్టీ పైపట్టులేక కారణం కమ్యూనిస్టుపార్టియేనని రాష్ట్ర మార్క్సిస్టుపార్టి కమిటీ చేసిన తీర్మానాన్ని వివరిస్తూ చెప్పారు.

దేశవ్యాపకంగా తమ ఎత్తుగడలు, విధానం సరైనదేనని ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అన్నారు.

ప్రశ్న: ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్నకర ధోరణులను అవలంబించిందని చెబుతున్నారుగదా! గుంటూరులోని రెండు నియోజకవర్గాలలో ఒకటి, మంగళగిరిస్థానాలు మార్క్సిస్టుపార్టికి బలమైన కేంద్రాలని చెప్పారు. ఎన్నికల ఫలితాలవలన కమ్యూనిస్టుపార్టికి ఆ స్థానాలలో బలమున్నదని తేలిందిగదా?

సమాధానం: మంగళగిరిలో నామమాత్రమైన మెజారిటీ మాత్రమే వారికి వచ్చింది.

ప్రశ్న: మార్క్సిస్టుపార్టీకి స్వతంత్ర పార్టీ ఓట్లు కలవలేదా?

మాటి సమాధానంయివ్వకుండా శ్రీ బసవపున్నయ్య దాటవేశారు.

ప్రశ్న: గుంటూరుజిల్లాలో స్వతంత్ర పార్టీ ఓట్లు చేరడంవల్లనేగదా మీకు ఎక్కువ ఓట్లు వచ్చింది?

సమాధానం: స్వతంత్రపార్టీకి యేకొద్దిగా మాత్రమే ఓట్లున్నాయి. అవి పెద్ద లెక్కలోనివిగావు.

ప్రశ్న: ఎన్నికలముందు కమ్యూనిస్టుపార్టి ఓడించడం ముందు కర్తవ్యమని, తరువాత కాంగ్రెసుపార్టిని ఓడించడం అని చెప్పారుగదా? ప్రస్తుత పైఖరి యేమిటి?

సమాధానం: మేం యెప్పుడూ అలాచెప్పలేదు. కాంగ్రెసు ప్రధాన శత్రువు, తరువాత కమ్యూనిస్టుపార్టీ.

ప్రశ్న: కాంగ్రెసు వ్యతిరేకంగా రోజువారీగావచ్చే సమస్యల విషయంలో సహజీవనం నెరపుతారా? లేక పరస్పరంఒకరిని ఒకరు నాశనం చేసుకోనే పైఖరిని అవలంబించుతారా?

సమాధానం: ప్రజాసమస్యల విషయంలో సహజీవనం నెరపుతాం. ఒకరిని ఒకరు నాశనం చేసుకోవడం సాధ్యంకాదు. ఎవరిని నాశనంచేసినా ప్రజలే చేయాలి.

ప్రశ్న: ఇతర రాష్ట్రాలలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లోగూడ కాంగ్రెసు వ్యతిరేక వెల్లువ ఉన్నదని రాష్ట్ర కార్యవర్గ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలలో ఉన్నంత కాంగ్రెసు వ్యతిరేకత ఆంధ్రప్రదేశ్‌లో లేదని శ్రీ మోటూరిహనుమంతరావు ఇటీవలవ్యాసంలో పేర్కొన్నారు. ఒక దానికొకటి విన్నంగా ఉన్నాయా? లేదా?

సమాధానం:- ఆంధ్ర దేశంలో ఉన్న కాంగ్రెసు వ్యతిరేకతకు కూడాగట్టులేక పోయామని శ్రీ హనుమంతరావు పేర్కొన్నారు తప్ప మరేమీ లేదు.

### బంగ్లా కాంగ్రెస్ వామపక్ష పార్టీకాదు

ప్రశ్న:. కమ్యూనిస్టు పార్టీ, బంగ్లా కాంగ్రెసు పార్శ్వస్థులతో కూడిన సంఘటనను "మితవాద సంఘటన అని జనశక్తిలో రాశారు, దానిపై ప్రస్తుత వైఖరి యేమిటి?

సమాధానం: కాంగ్రెసు నుంచి విడివడి ఇటీవలనే రూపొందిన బంగ్లా కాంగ్రెసును వామపక్ష పార్టీ అని అంగీకరించం.

ప్రశ్న: ఈసంఘటనలోని పార్టీలనుచిన్న పార్టీలుగా పేర్కొన్నారుగదా? మీ సంఘటన కన్నా ప్రజాఐక్యసంఘటనను (బంగ్లాకాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ, ఫార్వర్డ్‌బ్లాక్ సంఘటన) ఎక్కువ స్థానాలలో విజయంపొందిందిగదా!

సమాధానం: ప్రజా ఐక్య సంఘటనకు మాకన్నా ఎక్కువ స్థానాలు రాలేదు. (శ్రీ హనుమంతరావు సమాధానం)

ప్రజా ఐక్యసంఘటన విజయం పొందిన స్థానాలు: 66

వామపక్ష ఐక్యసంఘటనవిజయంపొందిన స్థానాలు: 62

ప్రశ్న: కమ్యూనిస్టు పార్టీని వామపక్ష పార్టీలక్రింద ఎందుకు జమకడుతున్నారు?

సమాధానం: కమ్యూనిస్టుపార్టిని వామపక్షపార్టీగానాని, మితవాదపార్టీగానాని గుర్తించడంలేదు. 'రివిజనిస్టు' అని మాత్రమే పిలుస్తాం.

బెంగాల్, కేరళ రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీకన్న మార్క్సిస్టు పార్టీకున్న బలం ఆంధ్రప్రదేశ్‌లో లేదని ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ బసవపున్నయ్య అంగీకరించారు.

ఉభయ పార్టీలను సోదర పార్టీలని ఒక విలేకరి సంబోధించగా, తాము సోదరులంటే మాత్రం గాదని. పార్టీ చీలికకు ముందు నుంచే భేదాభిప్రాయాలు ఉన్నాయని, అది ఒకపార్టీ మరో ఒకపార్టీ తప్ప సోదర పార్టీలు మాత్రం కాదని ఆయన అన్నారు.

లంధ్రదేశంలో ఎన్నికల సమయాన్లు జరిగి ఉన్నట్లయితే, అనేకంగా ఒంటరిగా పోటీచేయడానికి సిద్ధపడేవారమని ఆయన అన్నారు.

### రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన

(1 వ పేజీ తరువాయి)

హక్కుల్ని హరించడం యేమాత్రం సబబు కాదని పేర్కొన్నారు.

అధికారపార్టీ ఇష్టానుసారం గవర్నర్ పాలనను ఈ విధంగా నెలకొల్పటం భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని విమర్శించారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో హృదయ పరివర్తన వస్తే మంచిదని చెప్పారు.

అధ్యక్ష పాలనను ఇప్పుడయినా వెంటనే రద్దుచేయటం మంచిదని, బీహార్, పంజాబ్, తదితర రాష్ట్రాలలో మాదిరిగా రాజ్యాంగం దుర్మార్గంగా పనిచేయటానికి రాజస్థాన్‌లో కూడా అవకాశం యివ్వాలని అన్నారు.

### అత్యంత దురదృష్టకర నిర్ణయం

### సంయుక్త దళ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 13

రాజస్థాన్ శాసన సభను తాత్కాలికంగా రద్దుచేయ్యాలని రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు అత్యంత దురదృష్టకరమైనదని సంయుక్త దళ్ నాయకుడు సుహర్వాల్ లక్ష్మణ్‌సింగ్ అన్నారు.

శాంతి, భద్రతల రక్షణ పేరిట ఇటువంటి ఉత్తర్వును రాష్ట్రపతి జారీచేయటం విచారకరమని ఆయన పత్రికల వారితో అన్నారు.

"రాష్ట్రపతి అంటే నాకు అపారగౌరవం వుంది. కాని ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే మెరుగైన నిర్ణయాల్ని ఆయన చేస్తారని ఆశించాను" అని లక్ష్మణ్‌సింగ్ అన్నారు.

సరియైన ప్రజాస్వామిక పద్ధతిని కొనసాగించటానికి రాష్ట్రపతి అవకాశం యిచ్చి వుండాల్సిందని ఆయన అన్నారు. ఇటువంటి నిర్ణయింద్వారా రాజస్థాన్‌కు అన్యాయమే జరిగిందని స్వష్టంచేశారు.

### క్రిందపడ్డా గెల్పునాదేనని సుఖాడియా

శాసనసభ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయలేక పోయినా రాష్ట్ర శాసనసభలో తన పక్షానికే మెజారిటీ వుందని కాంగ్రెస్ నాయకుడు సుఖాడియా రాష్ట్ర గవర్నర్‌కువ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఉత్తర్వు ఫలితంగా మార్చి 14 న జరగవలసిన రాష్ట్ర శాసనసభ సమావేశం ఆరోజు జరగదు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం నేడోక ప్రకటన గావించింది.

సుఖాడియాకు అధికారాన్ని కట్టబెట్టాలనే రాష్ట్ర గవర్నరు దర్శకు నిరసనగా రేపు (14 వ తేదీ) రాష్ట్ర శాసనసభముందు ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యాన బ్రహ్మాండమయిన ప్రదర్శనకు ఏర్పాట్లు జరిగాయి.

రాష్ట్రశాసనసభ తాత్కాలికంగా రద్దయిన దృష్ట్యా ఆ ప్రదర్శన జరిగేదీ లేనిదీ ఇంకా తెలియలేదు.

184 గురు సభ్యులున్న రాజస్థాన్ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌కు 87 స్థానాలున్నాయి. అంటే పూర్తి మెజారిటికి ఇంకా నల్గురు సభ్యులు తక్కువ.

ఈ 89 స్థానాల్లోనూ రెండు స్థానాల్లో ఒకే వ్యక్తి గెలిచారు. అంటే యదార్థానికి కాంగ్రెసు బలం 88 మాత్రమే.

స్వతంత్రపార్టీ 49, జనసంఘ్ 22, యస్. యస్.పి. 3, కమ్యూనిస్టు 1 చొప్పున స్థానాలున్నాయి. అంటే ప్రతిపక్షాలన్నిటికీ కలిసి 80 స్థానాలుంటాయి.

వీరుగాక 15 గురు ఇండిపెండెంటులు వున్నారు. వీరిలో 11 మంది జనకాంగ్రెస్‌వారు.

ఈ 11 మంది సంయుక్తదళ్‌లో చేరారు. అంటె సంయుక్తదళ్ బలం రాష్ట్ర శాసన సభలో 91 వుంటుంది.

### భారత్‌లో ప్రజాస్వామ్యం

### వేరూనుకొంటున్నదని శ్రీ లక్ష్మణస్వామి

### మొదలియార్ ప్రకటన

తిరువిరాపల్లి, మార్చి 13

భారతదేశంలో యిటీవల జరిగిన ఎన్నికలో పాల్గొన్నంత మంది అధిక సంఖ్యాక పోటీదారు ప్రపంచంలోని ఏ యితర దేశంలోను పాల్గొనలేదనీ, యింతమంది ఎన్నికలలో పాల్గొనడం ప్రజాస్వామ్యం స్థిరంగా వేరూనుకున్న దానికి నిదర్శనమనీ, మద్రాసు వ్యవసాయ కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న ఇక్కడ చెప్పారు.

తిరువాడి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పారు. ప్రజాస్వామ్యంలో యువకులు విశ్వాసం వుంచుకోవాలని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల్లో శిక్షణారాహిత్యం వుందనీ, అందుకు అక్కడి వాతావరణం, వారిపట్ల వ్యవహరించే పద్ధతి కారణమని అన్నారు.

### జెంగాల్ ఎన్నికల ఫలితాలపై పాక్ పత్రికల వ్యాఖ్యలు

(ఐ. పి. ఏ. విలేకరి)

కలకత్తా, మార్చి 14

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపై తూర్పు పాకిస్తాన్ పత్రికలు ముక్తంమీద హర్షం ప్రకటించాయి.

పశ్చిమబెంగాల్‌లో ప్రజాస్వామ్యం గట్టిగా వేళూరినదని, ఓటు హక్కు ప్రాధాన్యాన్ని ప్రజలు గ్రహించారని ఆ పత్రికలు వ్యాఖ్యానించాయి.

అయితే, అయూబ్ అనుకూల పత్రిక 'హార్నింగ్ న్యూస్' ధోరణి మాత్రం మిగతా పత్రికల ధోరణికి పూర్తి భిన్నంగావుంది.

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టుల సంఖ్యాబలం పెరగడం, చివరకు వారు మంత్రివర్గంలో స్థానం సంపాదించు కోవడం అక్కడి అల్లకల్లోలానికి, దౌర్జన్య కాండకు దారితీస్తుందని ఆ పత్రిక ఒక్కటే వ్యాఖ్యానించింది.

కాంగ్రెసు నియంతృత్వం అంతమైందని మిగతా పత్రికలు వ్యాఖ్యానించాయి. పాకిస్తాన్‌లో కూడా ప్రజలకు అలాంటి అవకాశమే యిస్తే, వారు కూడా 'నియంతలను' తుడిచి పెట్టి వేయగలరని ఆ పత్రికలు వివరించాయి.

భారత పాకిస్తాన్ దేశాలమధ్య సామ్యవాదం పెంపొందడానికి నాల్గవ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు దోహదకరం కాగలవని ఆ పత్రికలు పేర్కొన్నాయి.

తూర్పు పాకిస్తాన్ పత్రిక "సంగ్‌లాన్" ఎన్నికల గురించి వ్యాఖ్యానిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలకు కేటగ్రేస్ సంఘటనను ఏర్పాటు చేయలేక పోయినందుకు విచారం ప్రకటించింది. ఒక వామపక్ష ఐక్యసంఘటన దీన్ని ఏర్పడి వుండే, కాంగ్రెసును మరింతగా తుడిచిపెట్ట వీలయ్యేదని, తమ గుణపాఠాన్ని తూర్పుపాకిస్తాన్‌లోని రాజకీయ పక్షాలు గ్రహించడటం మంచిదని, ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

### అమరవీరులకు బెంగాల్ సంఘటన నాయకుల శ్రద్ధాంజలి

### రాష్ట్రంలో 'స్మారకదినం'

కలకత్తా మార్చి. 13

గత సంవత్సరం బెంగాల్‌లో జరిగిన ఆహార ఆందోళన సందర్భంలో అసువులు బాసిన అమరవీరులకు ఐక్య సంఘటన నాయకులు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించారు.

సెంట్రల్ కలకత్తాలోని సురోడ్ మల్లిక్ స్క్వేర్‌లో నెలకొల్పిన అమర వీరుల స్తూపంపై పుష్పగుచ్ఛాలు వుంచి, కొంత సేపు శరస్సులు వంచి, ఐక్యసంఘటన నాయకులు ప్రజల కోసం ఆత్మ బలిదానం చేసిన వీరుల పట్ల తమ గౌరవ భక్తి ప్రపత్తుల్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రమంతటా ఈ రోజు 'ఆహరవీరుల స్మారక దినం'జరిగింది. గత ఏడాది ఆహార ఆందోళన సందర్భంలో మొత్తం 30 మంది నిండు ప్రాణాలను కాంగ్రెసు ప్రభుత్వం బలిగొన్నది. వారి స్మృత్యర్థం ఈ రోజు కలకత్తాలో బ్రహ్మాండమయిన ప్రదర్శనజరిగింది

### ఢిల్లీకి బెంగాల్ మంత్రివర్గ రాయబారం

### రాష్ట్రానికి కేంద్రం యిచ్చే సహాయంపై చర్చలనిమిత్తం

కలకత్తా, మార్చి 13

బెంగాల్ రాష్ట్రానికి కేంద్రం చేసే ఆహారధాన్యం కేటాయింపుల గురించి, కలకత్తా నగర అభివృద్ధికోసమే రాష్ట్ర నల్లపు ప్రణాళికకు కేంద్రంచేసే ఆర్థిక సహాయం గురించి కేంద్రప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం రాష్ట్ర మంత్రివర్గ బృందమొకటి త్వరలో ఢిల్లీకి వెళ్ళనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ మంత్రివర్గ ప్రతినిధి వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలో, ఆర్థిక మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, రాష్ట్రఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వి. సి. ఘోషలు వుంటారు.

త్వరలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు సూచిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తనకొక లేఖవ్రాసినట్లు శ్రీ అజయ్ ముఖర్జీ తెల్పారు.

ప్రధాని పంపిన లేఖను రేపు రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి, సమాధానం పంపుతామని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశం కార్డిరోజుల్లోనే ఏర్పాటుచేసే పక్షంలో, రాష్ట్రమంత్రి వర్గ ప్రతినిధివర్గం అదే సమయంలో ఢిల్లీకి వెళ్తుందని లేని పక్షంలో ముఖ్యమంత్రి సమావేశానికి ముందుగానే తమ ప్రతినిధి వర్గం ఢిల్లీకి వెళ్ళగలదని ఆయన చెప్పారు.

### బెంగాల్లో విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

కలకత్తా, మార్చి 13

కలకత్తా ప్రెసిడెన్సీ కళాశాలవద్ద జరిగిన ఆందోళనసందర్భంలో విద్యార్థులపై ఇచ్చిన కేసులన్నిటినీ ఉపసంహరించటానికి బెంగాల్ వామపక్ష ప్రభుత్వం నిశ్చయించి వి.

శాంతి పరిస్థితిని సృష్టించడానికి, ఉద్రిక్తతను సడలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య తీసికొన్నట్లు అధికార ప్రకటన వెలువడింది.

విద్యార్థులు ప్రజాస్వామిక హక్కులుఇతర సమస్యల విషయంలో నూతన ప్రభుత్వం సద్భావం,సానుభూతితో ఇకముందు వ్యవహరించుతుందని ఆ ప్రకటన హామీనుంచింది. శాంతియుతంగా సాగించే ప్రజాస్వామిక

# బీహారు ప్రభుత్వంచే అవినీతి నిర్మూలన

## తొలి కాంగ్రెసేతర ప్రభుత్వ లక్ష్యంపై ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 14

బీహారు రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతిని సమూలంగా నిర్మూలించడానికి తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం సంకల్పించినదని ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఏ ప్రభుత్వంలోనైనాసరే, మంత్రులంతా నిస్సహాయులే నిజాయితీ పరులైనప్పుడు మాత్రమే. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని నిర్మూలించగలుగుతారని ఆయన వక్కాణించారు.

పత్రికా విలేకరులతో క్రిక్కిరిసిపోయిన ఈ గోష్ఠిలో బీహార్ ముఖ్యమంత్రితో పాటు, ఉపముఖ్య మంత్రి శ్రీ కర్పూరి ఠాకూర్, రెవిన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్‌సిన్హా కూడా పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలన విషయంలో తన మంత్రివర్గ సభ్యులంతా ఒకే రకమైన పట్టుదలతో వుండడం ముదావహమని శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సంబంధాలు, బీహారులో ఆహారసమస్య, మంచినీటి కొరత, రాష్ట్ర ప్రభుత్వ కోశాగారం ఖాళీగా వుండడం వంటి అనేక సమస్యలపై విలేకరులు బీహారు మంత్రులను ప్రశ్నించారు.

ప్రధానమంత్రి, ఇతర కేంద్ర మంత్రులు బాబు బీహారు ప్రజల కష్టాలను నివారించడంలో అన్ని విధాల, శక్తివంచనలేని సహాయం అందివ్వగలమని తమకు వాగ్దానం చేసినట్లు ఆయన తెలిపారు.

శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా, శ్రీ కర్పూరి ఠాకూర్, శ్రీ ఇంద్రదీప్‌సిన్హాలు ముగ్గురు నిన్న సాయంత్రం ప్రధాన మంత్రి, కేంద్ర ఆహార మంత్రిని, హోమ్‌మంత్రిని కలుసుకొని చర్చలు జరిపారు.

### రాష్ట్ర ఆహారపరిస్థితిపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 13

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా, ప్రధాని ఇందిరాగాంధిని ఈరోజు సాయంత్రం కలుసుకుని తీవ్రంగా వున్న రాష్ట్ర ఆహార పరిస్థితి గురించి చర్చించారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

బీహార్‌కు కేంద్రం నుండి 3½ లక్షల టన్నుల మేరకు ఆహార సప్లయి అవుతుందని శ్రీ సిన్హా చెప్పారు. రానున్న 3 మాసాల అవసరాలకు ఈ ధాన్యాలు అవసరమవుతాయని తెల్పారు.

రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో క్రాగేసేవు పత్రగ్రాసం కరువు తీవ్రంగావుందనిచెప్పారు.

శ్రీసిన్హాతో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కె. ఠాకర్, రెవిన్యూమంత్రి ఇంద్రదీప్ సిన్హాలు ఈ రోజు ఉదయం ఢిల్లీ వచ్చారు.

### నేడే శాసనసభ సమావేశం

పాట్నా, మార్చి 14

బీహార్ శాసనసభ బడ్జెటు సమావేశం రేపటి నుండి 24 రోజులపాటు జరుగుతుంది. ఇటీవలి సంవత్సరాల్లో యింతకొద్ది కాలం బడ్జెటు సమావేశం జరగడానికి యిదే ప్రథమం.

స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారిగా కాంగ్రెసు సభ్యులు 128 మంది ప్రతిపక్ష స్థానంలో కూర్చుంటారు. జనక్రాంతిదళ్, యస్. యస్. పి., కమ్యూనిస్టు పార్టీ, జనసంఘ్, ప్రజాసోషలిస్టుపార్టీలతో కూడిన ఐక్యసంఘటన సభ్యులు, ట్రెజరీ బెంచీల్లో కూర్చుంటారు. ముఖ్య మంత్రి మహామాయాప్రసాద్ ప్రధాన స్థానంలో కూర్చుంటారు.

ఐక్యసంఘటనలోని స్వతంత్ర పార్టీ, మార్క్సిస్టు పార్టీల సభ్యులు కూడా ట్రెజరీ బెంచీల్లో కూర్చోకపోయినా, పాలకవర్గం వైపునే కూర్చుంటారు.

శాసనసభలో వివిధ పంక్తులకు కావలసిన ఏర్పాట్ల విషయంలో సెక్రటేరియట్ నిమగ్నమై వుంది.

ఈ సమావేశంలో ఆర్థిక విషయాలపై చర్చతోటాటు మార్చి 15 న కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం, మార్చి 16 న స్పీకర్ ఎన్నిక, మార్చి 17 న గవర్నరు ప్రసంగం, మార్చి 20 న బడ్జెట్ ప్రవేశపెట్టటం జరుగుతాయి.

### సభలు-సమావేశాలు

గుడివాడ తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సర్వసభ్య సమావేశం మార్చి 15వ తేదీన రాత్రి 8.30 గంటలకు గుడివాడలోని విజయాలాడ్జింగ్ హౌస్‌లో జరుగుతుంది.

సమావేశానికి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి, శ్రీ చండ్ర రాజేశ్వరరావు జిల్లాసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణ రావుగార్లు హాజరవుతారు.

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగావలసిన హక్కులకొరకు శాంతియుతంగా పోరాడే హక్కు విద్యార్థులకు వున్నదని ఆ ప్రకటనలో నిర్ధారించారు.

కొంతమంది కలకత్తా పుర ప్రముఖులు జరిపిన ఉమ్మడి సంప్రదింపులు శాంతంగా పరిష్కారం అయ్యేసంపుటం రాష్ట్ర ప్రభుత్వం సంతోషాన్ని వ్యక్తపరిచింది.

### కేంద్ర మంత్రివర్గంపై శ్రీ పాటిల్ వ్యాఖ్య

బొంబాయి, మార్చి 1

కేంద్ర నూతన మంత్రివర్గ ఏర్పాటుపై మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యాఖ్యానిస్తూ, ప్రధాని నియమించిన నూతన మంత్రివర్గం తనకు పెద్దగా సంభ్రమాశ్చర్యాలను కల్గించలేదని అన్నారు.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ నాయకురాలిగా ఆమెను ఒకసారి ఎన్నుకున్నతర్వాత తనకిష్టమైనవారిని ఎవరినైనా మంత్రులుగా నియమించే హక్కు ఆమెకుంటుంది, కొత్త మంత్రివర్గానికి సంబంధించి సంతవరకు సంఖ్యాబలం మెరుగైంది, ఇక శక్తిసామర్థ్యాలంటారా, మనం వేచిచూడాం అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ పాటిల్ తన పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా చెప్పారు.

ప్రతిపక్షం సవాల్‌ను ఎదుర్కొనేందుకు నూతన మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీని ఐక్యంగా వుంచాలనిప్రార్థిస్తున్నాను. ఐక్యంగా వుండగలదని ఆశిస్తున్నాను. ఈదశలో అంతకన్నా నేనేమీ చెప్పలేను. పార్టీని, పార్లమెంటును తన స్వంత పద్ధతిలో నడిపేందుకు ప్రధానికి మరి ఆవకాశం ఇవ్వవలసివుంది, అని ఆయన పేర్కొన్నారు.

### అజయ్‌ముఖర్జీ వ్యాఖ్య

కలకత్తా, మార్చి 13

శ్రీమతి ఇందిరాగాంధి నూతనమంత్రివర్గ నిర్మాణంపై వ్యాఖ్యానిస్తూ "ఇదంతా మంచిదే" అని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ క్లుప్తంగా వ్యాఖ్యానించారు.

### కాంగో మాజీ ప్రధాని షోంబేకు మరణ శిక్ష

కిన్‌షాసా, మార్చి 13

విద్రోహం తలపెట్టాడన్న నేరంక్రింద, కాంగో మాజీ ప్రధాని మోయిస్ షోంబేకు ప్రత్యేక మిలిటరీ న్యాయస్థానం మరణశిక్ష విధించింది.

షోంబే అస్తులన్నీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. షోంబే పరోక్షంలో యీ విచారణ జరిగింది.

### షోంబే యీసడింపు

మాడ్రిడ్, మార్చి 14

కాంగో దైనిక న్యాయస్థానం తనకు విధించిన మరణశిక్షను తాను యే విధంగానూ న్యాయమని భావించలేక పోతున్నాను అని ప్రస్తుతం స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో ప్రవాస జీవితం గడుపుతున్న కాంగో మాజీ ప్రధాని మొయిసే షోంబే నిన్న రాత్రి వ్యాఖ్యానించారు.

కేవలం పదినిముషాల్లో యిచ్చిన తీర్పు న్యాయసమ్మతమని అనుకోవడానికి ఎలా వీలవుతుంది? అని ఆతను పత్రికా విలేకరులను ప్రశ్నించారు.

న్యాయస్థానం ముందు హాజరుకావలసిందిగా తనను పిలవడమైనా జరగలేదని ఆతను అన్నారు.

పశ్చిమ బెంగాల్

# అవినీతి ఆరోపణలపై క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతాం

## శాసనసభలో శ్రీ జ్యోతిబాసు ప్రకటన

### కాంగ్రెస్ మంత్రుల అవినీతి ఆరోపణలపై దర్యాప్తుజరపాలనీ, లేకపోతే తలెత్తుక తిరుగలేమని కాంగ్రెస్ సభ్యుని గగ్గోలు

కలకత్తా, మార్చి 13

ప్రతి ఒక్క అవినీతి కేసు వివరాలను ఐక్య సంఘటన ప్రభుత్వం పరిశీలించి, దొంగ లెవరో బహిర్గతం చేసేందుకు ప్రయత్నిస్తుంది. అని బెంగాల్ ఉప ముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ శాసనసభలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

అంతకుముందు కాంగ్రెసు సభ్యులు శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ మాట్లాడుతూ, అవినీతి ఆరోపణలన్నింటినైనా సుప్రీంకోర్టు జడ్జి అధ్వర్యాన ఒక కమీషన్‌నుపేసి దర్యాప్తు జరిపించాలని ముఖ్యంగా రాష్ట్రంలో పనిచేసి విరమణ చేసిన కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులపై లంచాలు పుచ్చుకొన్నట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని అన్నారు.

శ్రీ రాయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాంగ్రెసు నాయకులైనా పదవీ విరమణ చేస్తున్న కాంగ్రెసు మంత్రులైనా విన్నపుతున్న అవినీతి ఆరోపణలు తమను తీవ్రంగా ఆందోళనపడుతున్నాయని అన్నారు. ఈ అవినీతి, లంచాలవ్యవహారాలనుగురించి ప్రజలు ప్రతిచోటా బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ వాతావరణంలో కాంగ్రెసు సభ్యులమైన మేము తలెత్తుకొని తిరిగి, మా బాధ్యతలను నిర్వహించలేకపోతున్నాం. కనుక ఈ ఆరోపణలపై ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధినాయకత్వ దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఎంతైనావుందని శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ వాదించారు.

### సభలో అల్లరికి కాంగ్రెస్ సభ్యుల ప్రయత్నం

సభలో మామూలు కార్యక్రమం పూర్తి కాకుండానే శ్రీ రాయ్ ప్రసంగించేందుకు లేవగా స్పీకర్ శ్రీ విజయ్‌బెనర్జీ శ్రీ రాయ్‌ని కూర్చోవలసిందిగా కోరారు. దీనితో కాంగ్రెసు సభ్యులు వప్పట్లుకొట్టి గోల చేయడం ప్రారంభించారు. ఐక్యసంఘటన సభ్యులు కాంగ్రెసు సభ్యులు అనుచిత ధోరణిని నిరసిస్తూ కేకలు వేశారు.

శాసనసభలో గందరగోళం సద్దుమణగక ముందే, శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకులు శ్రీ కె. ఎన్. దాస్‌గుప్తా లేచి 'కమ్యూనిస్టులు తనను బెదిరిస్తున్నట్లు ఒక పత్రికా సంపాదకుడు టెలిగ్రాము పంపారని' అన్నారు.

సభలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రాయ్ ప్రసంగాన్ని కొనసాగించి, కాంగ్రెస్ నాయకుల అవినీతి ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సూచించినట్లు ప్రకటించారు.

### అజయ్ ముఖర్జీ పత్రికాగోష్ఠి

అవినీతికి సంబంధించిన విషయాలపై తాను రేపు రాష్ట్ర నిఘాసంఘ కమిషనర్‌తో చర్చిస్తు జనవ నున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ విషయమై నిఘాసంఘ కమిషనర్ తీసుకున్న చర్యలను గురించి, వివరణ సందర్భంగా ఆయన ఎదుర్కొంటున్న చర్యలను గురించి వివరంగా అడిగి తెల్పుకోగల వెంటనే కళాశాలకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

తమ చదువులు పూర్తికాగానే ఉద్యోగ వసతి చూపించాలని, వేతనాలను పెంచాలని, ప్రభుత్వ వసతి సర్వీసుల్లో పరిమితి పెంచాలని డిమాండ్ చే

# రేడియో

గురువారం — మార్చి 16

శక 1888 ★ ఫాల్గుణ : 25

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం. భక్తిరంజని; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 జక్కాయధరలు; 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా; 7.15 నాదస్వరం; 7.30 హై. రిలే; 7.45 సంగీత శకలు; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 కోలేటి వెంకటేశ్వర్లు; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్యక్రమాలకు; 1.00 నాదస్వరం; 1.30 ఆం. వా; 1.40 హిం.వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. రిలే; 6.00 ఆం: వా; 6.05 ప్రాం.వా; 6.15 వాద్యబృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తె.వా; 7.15 దీక్ష; 7.30 పదురంగం; 7.45 హై. రిలే; 8.30 న్యూస్ రీల్; 8.40 చిత్ర తరంగిణి; 8.50 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 భక్తి నుండి రిలే; 10.00 ఓలేటి వెంకటేశ్వర్లు; 10.30 ఆం. వా. 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. మంగళ ధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా. 6.45 సూక్తిముక్తావళి; 6.50 జక్కాయధరలు; 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా; 7.15 నాదస్వరం; 7.30 హై. రిలే; 7.45 సంగీత శకలు; 8.00 ఆం. వా; 8.15 సంస్కృత పాఠం; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్యక్రమాలకు; 1.00 స్త్రీలకు; 1.30 ఆం. వా; 1.40 చిత్రపథి; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా. 2.20 హస్సాన్ మొహమ్మద్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామస్థుల్కు; 5.50 బాలవిహార్; 6.00 ఆం.వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం.వా. ఉర్దూ; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యవసాయిక విషయాలు; 7.00 తె.వా; 7.15 దీక్ష విజయవాడ రిలే; 7.30 పదురంగం విజయవాడ రిలే; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 న్యూస్‌రీల్; 8.40 లలిత సంగీతం; 8.50 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 ఆంగ్లం; 10.00 ఎమ్. ఎమ్. గోల్‌వాల్‌కర్; 10.30 ఆం.వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - (బి)

### కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

### విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

88.42 మీ (3355 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

6.00 హై. ఎ. వలె; 7.45 సమాప్తి

47.02 మీ (6120 కిలోసై)

8.00. హై ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

11.55 వయోలిన్; 12.05 సమాప్తి

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 1.00 నేతి శ్రీరామశర్మ; 1.30 హై.ఎ.వలె; 2.10 గానసుధ; 2.20 హై. ఎ. వలె; 2.30 ప్రసార సమాప్తి

62.50 మీ (4800 కిలోసై)

సాయంత్రం: 5.30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హై. ఎ. వలె; 10.00 నేతి శ్రీరామశర్మ; 10.30 (హైద్రాబాద్- ఎ వలె; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 ఆం.వా; 6.45 సంగీతామృతం; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 అహింసయిన్ కురిళ్; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ వార్తలు; 1.30 ఆం వా, 1.40 హిం.వా; 1.50 తె.వా; 2.00 సుహాగ మంజరి; 2.30 ప్రసారసమాప్తి. (5.30 నుండి 6.40 వ॥ 60.38 మి. గూడా)

సాయంత్రం. 5.30 ఆంగ్లం; 6.00 ఆం.వా; 6.15 ప్రాంతీయ శెయిరిగళ్; 6.20 వాతావరణసూచన - స్థానిక ప్రకటనలు. 6.45 మిద్రాసు ఎ వలె; 7.00 తె.వా; 7.15 వాద్య సంగీతం; 7.45 విశ్వవిద్యాలయాలకు; 8.00 ఆంగ్లం; 8.15 అంజలి; 8.30 న్యూస్ రీల్; 8.45 విరామ సంగీతం; 8.50 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన, జన గణ మన - సమాప్తి.

కలవకుర్తి పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ డి.గోపాల రెడ్డి అధ్యక్షతన జరిగింది.

## వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, మార్చి 14

విజయవాడ రీజినల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన వుత్పత్తి దారులనుండి కొనుగోలుచేసిన 13-3-67నాటి బోనుధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు.)

### ధాన్యం

| | | |
|---|---|---|
| నంబర్లు : విజయవాడ | రు. 37.13 | 49.50 |
| " కాకినాడ | 37.13 | 49.50 |
| " చిత్తూరు | — | — |
| అక్కుళ్ళు: విజయవాడ | 31.13 | 41.50 |
| " తాడేపల్లిగూడెం | 31.13 | 41.50 |
| " కాకినాడ | 31.13 | 41.50 |
| " ఆముదాల వలస | — | — |
| సన్న కృష్ణకాటుకలు : | | |
| తాడేపల్లిగూడెం | 34.13 | 45.50 |
| సన్నాలు : ఆముదాలవలస | — | — |
| మొలకొలుకులు నెల్లూరు | 37.13 | 47.50 |

### మిల్లు బియ్యం 100 కి

| | |
|---|---|
| నెంబర్లు : విజయవాడ | 78.02 |
| " కాకినాడ " | 78.02 |
| అక్కుళ్ళు : విజయవాడ కొత్తవి | 65.32 |
| " తాడేపల్లిగూడెం " | 65.32 |
| " కాకినాడ " | 65.32 |
| " ఆముదాల వలస | — |
| సన్న కృష్ణకాటుకలు : | |
| తాడేపల్లిగూడెం | 71.93 |
| నంబర్లు : చిత్తూరు | — |
| సన్నాలు : ఆముదాలవలస | — |
| మొలకొలుకులు : నెల్లూరు | 78.02 |

### వేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | 147.32 |
| " | నంద్యాల | 165.00 |
| " | ఆదోని | 168.75 |
| " | విజయనగరం | 151.00 |
| పప్పు | విజయవాడ | 213.75 |
| " | నంద్యాల | 212.00 |
| " | ఆదోని | 215.00 |
| " | విజయనగరం | 220.00 |
| నూనె | విజయవాడ | 449.60 |
| " | నంద్యాల | 442.50 |
| " | ఆదోని | 440.00 |
| " | విజయనగరం | 450.00 |

### అపరాలు

| | | |
|---|---|---|
| కందులు : | విజయవాడ | 84.00 |
| " | గుంటూరు | 85.00 |
| " | ఆముదాలవలస | — |
| మినుములు : | విజయవాడ | 140.00 |
| " | గుంటూరు | 142 00 |
| " | ఆముదాలవలస | 108.00 |
| పెసలు | విజయవాడ | 122.00 |
| " | గుంటూరు | 120.00 |
| " | ఆముదాలవలస | 106.00 |
| " | విశాఖపట్నం | 118.00 |
| శనగలు : | విజయవాడ | 145.00 |

### జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం | తెల్లవి | 61.21 |
| నంద్యాల | పచ్చవి | 51.50 |

### బెల్లం

| | | |
|---|---|---|
| తునిలో | 1 వ రకం | 114.00 |
| " | 2 వ రకం | 96.00 |
| హిందూపురంలో | 1 వ రకం | 120.00 |
| " | 3 వ రకం | 105.00 |
| చిత్తూరులో | 1 వ రకం | 91.50 |
| " | 3 వ రకం | 85.00 |
| అనకాపల్లిలో | 1 వ రకం | 90.00 |
| " | 3 వ రకం | 84.00 |
| తాడేపల్లిగూడెం | 1 వ రకం | 114.00 |
| | 2 వ రకం | 96.00 |

### జీడిపప్పు

| | | |
|---|---|---|
| వేటపాలెం | అమెరికన్ రకం | 1051.09 |
| " | ఇండియన్ | 990.90 |
| " | బద్దలు | 822.72 |
| " | ముక్కలు | 627.27 |

### మిర్చి

| | | |
|---|---|---|
| జి. 2. ఒకటవ రకం గుంటూరు | | 330.00 |
| జి. రెండవ రకం " | | 370.00 |
| జి. వ2 రకం 2. తర్గ | | — |

### చింతపండు

| | | |
|---|---|---|
| చిత్తూరులో | | 190.00 |
| హిందుపురంలో | 1 వ రకం | 300.00 |
| " | 2 వ రకం | 280.00 |
| బంగారెడ్డిగూడెంలో | | 190.00 |
| నందనవల్లి | | 280.00 |

### నెయ్యి

| | నల్లారు | దేశవాళి |
|---|---|---|
| ఒంగోలులో | | 840.00 |
| గుంటూరు | 840.00 | 850.00 |

### కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి : | పాతవి |
|---|---|---|
| విజయవాడ : | 450.00 | — |
| రాజమండ్రి | 400.00 | — |
| పాలకొల్లు : | 365.00 | 410.00 |

### వసుపు

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో : | కొమ్ములు | 134.00 |
| " | కొమ్ములు | 147.50 |
| " | దుంపలు | 117.25 |
| కడపలో : | కొమ్ములు | 132.00 |
| " | దుంపలు | 125.00 |

### జనపనార

| | | |
|---|---|---|
| విజయనగరం : | మొదటిరకం | 107.35 |
| | రెండవరకం | 103.15 |
| | మూడవరకం | 95.11 |

## ఆహార కార్పొరేషన్ ఉద్యోగుల వేతనాలు

### ఉత్పత్తి కౌన్సిల్‌కు నివేదించాలని నిర్ణయం

హైద్రాబాద్, మార్చి 13

కేంద్ర ప్రభుత్వ ఆహార కార్పొరేషన్ ఉద్యోగుల వేతన స్కేళ్ళను వారి పని పరిస్థితులను పరిశీలించి పునర్నిర్ణయంచెయ్యడానికి జాతీయ ఉత్పత్తి కౌన్సిల్‌కు నివేదించాలని ఆహార కార్పొరేషన్ అధికారులకు కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులకు మధ్య జరిగిన సమావేశం నిర్ణయించినట్లు హైద్రాబాద్ శాఖ ప్రతినిధి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే వివిధ ఉద్యోగుల వేతన స్కేళ్ళను, గ్రేడ్లను జాతీయ ఉత్పత్తి కౌన్సిల్ పరిశీలించి, ఆహార కార్పొరేషన్ ఉద్యోగులు నిర్వహించవలసిన బాధ్యతల దృష్ట్యా వివిధ డిపోలలోని, ఆఫీసులలోని ఉద్యోగుల గ్రేడ్లను వేతన స్కేళ్ళను నిర్ణయించాలని కోరుతూ వివిధ శాఖలకు అఖిలభారత సంఘం లేఖలు పంపింది.

సీనియర్ గోదాం కీపర్లకు, జూనియర్ గోదాంకీపర్లకు, వ్యూమిగేషన్ అసిస్టెంట్లకు, వాల్లవరగతి నిర్ణయించి సక్రమమైన గ్రేడ్లను మార్చి 31 లోపల నిర్ణయించవలసినదిగా కోరుతూ మార్చి 7 న దేశవ్యాపితంగా ఆహార కార్పొరేషన్ ఉద్యోగులు కోర్కెల దినం జరిపిన విషయం పాఠకులకు విదితమే.

రెండు నెలలోగా జాతీయ ఉత్పత్తి కౌన్సిల్ సిఫారసులను చెయ్యాలని, ఆ సిఫార్సులను పరిశీలించి అమలు పరచడానికి ఉద్యోగుల సంఘ ప్రతినిధులతో కార్పొరేషన్ సమావేశం జరపాలని అడగనున్నట్లు ఆ లేఖలో తెలియచేశారు.

జాతీయ ఉత్పత్తి కౌన్సిల్ చేసిన సిఫార్సులను అంగీకరించిన తర్వాత, వాటిని ఎప్పటి నుంచి అమలు జరిపేదీ ఆహార మంత్రిత్వ శాఖతో సంప్రతించిన మీదట నిర్ణయించ బడుతుందని తెలియ జేశారు.

ప్రస్తుత పరిణామాలపై దక్షిణ ప్రాంతపు

## జగ్గయ్యపేటలో కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ

జగ్గయ్యపేట, మార్చి 14

జగ్గయ్యపేట నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం మార్చి 16 న జగ్గయ్యపేటలో జరుగుతుంది. కమ్యూనిస్టుపార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావుగారు రిపోర్టు ఇస్తారు.

ఉద్యోగులు అంత సంతోషంగా లేరనీ, వర్షపు దక్షిణ ప్రాంతపు ఉద్యోగుల ప్రతినిధులెవరూ పాల్గొనలేదనీ కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

స్పెయిన్, బర్మాల మధ్య దౌత్యసంబంధాలు నెలకొన్నట్లు స్పెయిన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

## ఆచరణలో సోషలిజం

| | | పే. | రు. |
|---|---|---|---|
| 1. మధ్య ఆసియాలో సోషలిజం | —తాష్కందేవ్ | | 1-00 |
| 2. సోషలిజం, వర్తమానం, భవిష్యత్తు | | | 0-20 |
| 3. హిస్సార్ లోయ | —పావెల్ లుక్నిత్స్కీ | 74 | 0-35 |
| 4. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్కుల సమాఖ్య రాజ్యాంగచట్టం | | 108 | 1-50 |
| 5. సోవియట్ యూనియన్‌లో అంటు వ్యాధులను అదుపులోనికి తెచ్చుట | —పిక్టానోవ్ | 110 | 0-55 |

పోస్టేజి అవసరం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

సమకాల ప్రాధాన్యం గల

## సరికొత్త సోవియట్ గ్రంథాలు

| | | పేజీలు | రు. |
|---|---|---|---|
| ★ ఆసియా జాగ్రతి | —వి. ఐ. లెనిన్ | 118 | 0-70 |
| ★ నూర్మిస్టు - లెనినిస్టు మూల సూత్రాలు (సోషలిజం - కమ్యూనిజం) | నవ భాగం | 423 | 1-50 |
| ★ మధ్య ఆసియాలో సోషలిజం | —ఎ. రోసల్యకోవ్, యస్. కాష్టినోవ్ | 124 | 1-00 |

పోస్టేజి అవసరం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

ADMARK








విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రచురణ, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు, ఏటుకూరి బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4